



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 31 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# మా రాష్ట్రానికి రండి

## గ్రీన్ ఎనర్జీలో ఎన్నెన్నో అవకాశాలు.. భారీగా పెట్టుబడులు పెట్టండి
## యూఏఈ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

- బ్యాటరీ స్టోరేజీ, సూపర్ కెపాసిటర్స్ తయారీలో పెట్టుబడులకు అపెక్స్ ఆసక్తి
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై అగ్రియా సానుకూలత
- యూఏఈలో రెండో రోజూ చంద్రబాబు పర్యటన
- అబూధాబీలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు
- లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీతోనూ భేటీ
- భారత కాన్సుల్ జనరల్ విందుకు హాజరు.. టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్‌వర్క్ లంచ్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

అబూధాబీలోని ప్రముఖ టెక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నెట్‌వర్క్ లంచ్ చేశారు. ఈ ముఖాముఖిలో జీ42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యూఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, ఇన్సెప్షన్ సీఈవో ఆశిష్ కోషి తదితరులు పాల్గొన్నారు. ఏపీని భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలన్న తమ లక్ష్యాన్ని చంద్రబాబు వారికి వివరించారు. యూఏఈలోని టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూపు ఏర్పాటు చేసి రాష్ట్రంలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలన్న తన ఆకాంక్షను కూడా తెలియజేశారు. విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని, ఈ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ఆయన యూఏఈకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగంలో పెట్టుబడి పెట్టాలని ప్రముఖ సంస్థ అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ చైర్మన్ ఖలీఫా కోరీని కోరారు. బ్యాటరీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులపైనా చర్చించారు. హైకెపాసిటీ బ్యాటరీ స్టోరేజీ ద్వారా గ్రిడ్ డిమాండ్‌ను నిర్వహించేందుకు ఆస్కారం ఉందని అపెక్స్ ప్రతినిధులు ఆయనకు తెలిపారు. సూపర్ కెపాసిటర్స్ తయారీలోనూ అపెక్స్‌కు మంచి పేరుండడంతో ఏపీలో అందులోనూ పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. చంద్రబాబు ఆహ్వానాన్ని తప్పక పరిశీలిస్తామని, పెట్టుబడులు పెడతామని అపెక్స్ హామీ ఇచ్చింది. అపెక్స్ సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి - మిగతా 2లో



# 'ఆసియాన్'కు వర్చువల్‌గా

- సదస్సును ఉద్దేశించి ఆన్‌లైన్‌లో ప్రసంగించనున్న ప్రధానమంత్రి మోదీ
- మోదీకి బదులుగా హాజరుకానున్న విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- ఈ సదస్సులో వర్చువల్‌గా పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా
- ఆసియాన్-ఇండియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నదే నా ఆకాంక్ష

5



# సీఎం అభ్యర్థి తేజస్వి

- బిహార్‌పై మహాగఠ్‌బంధన్ కీలక నిర్ణయం
- ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముకేశ్ సాహ్నీకి అవకాశం
- ఇతర వర్గాల నుంచి మరికొందరిని కూడా డిప్యూటీ సీఎంలుగా
- కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గహ్లోత్ సమక్షంలో కూటమి నేతలు సమావేశం



# నిండా ముంచిన వాన

- రాయలసీమలో భారీగా పంట నష్టం
- వాగులు పొంగడంతో పలుచోట్ల నిలిచిన రాకపోకలు
- ప్రకాశం జిల్లా రాచర్లలో 8.5 సెం.మీ. అత్యధిక వర్షం
- ఏలూరు జిల్లా కలిదిండిలో 7.82, గుంటూరు జిల్లా దుగ్గిరాలలో 6.94 సెం.మీ. వర్షపాతం నమోదు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. దీని ప్రభావంతో రెండు రోజులుగా రాష్ట్రమంతటా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. గురువారం కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. వరి చిరుపొట్ట దశలో వర్షాలు పడటంతో పంట నష్టం తప్పేలా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. అత్యధికంగా దుగ్గిరాల మండలంలో 6.94 సెం.మీ. వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలో గడచిన 24 - మిగతా 2లో

# బీహార్‌కు డబుల్ ట్రబుల్

- ఎన్డీఏ పాలనలో రాష్ట్రం అధోగతి
- చతికిలపడిన ఆర్థిక వ్యవస్థ
- నిరుద్యోగం విలయ తాండవం
- శాంతిభద్రతలు ఆందోళనకరం
- వ్యవసాయానికి ప్రోత్సాహకం లేదు
- అప్పుల ఊబిలో అన్నదాతలు
- వ్యాపారవేత్తలపై పెరిగిన దాడులు
- ఎన్నికల్లో ఎన్డీఏకి ఎదురుగాలి

5




# తుని లైంగిక దాడి నిందితుడి ఆత్మహత్య

## చెరువులో టీడీపీ నాయకుడు నారాయణరావు మృతదేహం

వివరాలు 2లో..

## ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెట్టి

# వికృతానందం

## చరిత్రలో ఇంతలా మోసం చేసిన సీఎం మరొకరు లేరు
## చంద్రబాబుపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపాటు

- ఎన్నికల్లో తీపి మాటలతో ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపారు
- అధికారంలోకి రాగానే ఐఆర్, మంచి పీఆర్సీ ఇస్తామన్నారు
- తీరా మేం వేసిన పీఆర్సీనే రద్దు చేశారు.. పీఆర్సీ చైర్మన్‌ను వెళ్లగొట్టారు
- జీతాలు పెరగకుండా అడ్డుకోవడానికే కుట్రపూరితంగా పీఆర్సీ వేయడం లేదు
- అప్పుడు, ఇప్పుడు అంటూ ఏకంగా నాలుగు డీఏలు పెండింగ్‌లో పెట్టారు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల హామీల అమలుపై ఉద్యోగులంతా రోడ్డెక్కిన తర్వాత చంద్రబాబు అనేక డ్రామాలు చేస్తూ ఒక్క డీఏ ప్రకటించాడు.. ఆ ప్రకటనే తప్ప.. ఇంత వరకు డీఏ ఇచ్చింది లేదు. ఫస్ట్ దసరా అన్నాడు.. తరువాత నవంబర్ అన్నాడు.. తరువాత దీపావళి అన్నాడు.. దానికి పెద్ద బిల్డప్ ఇచ్చారు. వాళ్లకు రావాల్సింది నాలుగు డీఏలు ఉంటే ఒక్క డీఏకి ఉద్యోగులంతా సంబరాలు అంటూ ప్రచారం నడిపారు. జిమ్మిక్కులు చేశారు. చివరకు ఇచ్చిన ఒక్క డీఏ అరియర్స్‌ను ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత ఇస్తామని జీవోలో చెప్పారు. 3.5 లక్షల మంది పెన్షనర్లకు డీఆర్ అరియర్స్ రెండేళ్ల తర్వాత ఇస్తామని - మిగతా 2లో

# అటవీ భూముల సేకరణపై జాతీయ వన్యప్రాణి బోర్డుకు నివేదిక



## రాష్ట్ర సీతాకోక చిలుకగా.. తిరుమల కీటకం గుర్తింపునకు ప్రతిపాదన
## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దుల్లో మదపుటేనుగుల సంచారంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఒడిశా నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించిన రెండు ఏనుగుల గుంపులు పంటలు ధ్వంసం చేస్తున్నాయని సమాచారం వచ్చింది. వాటి కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చెయ్యండి. వాటిని తిరిగి అడవుల్లోకి మళ్లించండి. అవసరమైతే ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వాటిని వెనక్కి పంపేలా చర్యలు తీసుకోండి' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ–పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ - మిగతా 2లో

# మా రాష్ట్రానికి రండి

-మొదటిపేజీ తరువాయి

పంపాలని సీఎం కోరగా.. తప్పనిసరిగా పంపుతామని, సముద్రమార్గంలో వాటిని పంపుతామని చైర్మన్ ఖలీఫా తెలిపారు. ఆతిథ్య రంగంలోనూ ఈ సంస్థ ఉండడంతో అందులోనూ పెట్టుబడులకు చంద్రబాబు ఆహ్వానించారు. అనంతరం పునరుత్పాదక ఇంధన రంగంలో పేరొందిన మస్దార్ సంస్థ సీఈవో మొహమ్మద్ జమీల్ అల్ రమాహీతో ఆయన భేటీ అయ్యారు. ఏపీ–మస్దార్ మధ్య భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. సౌర, పవన, గ్రీన్‌హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దిగ్గజ సంస్థ అగ్తియా గ్రూప్ సీఈవో సల్మీన్ అల్మేరీతోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్‌లో ఏపీలో పెట్టుబడులకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని.. రాష్ట్రంలో కోకో ఉత్పత్తి జరుగుతోందని.. చాక్లెట్ పరిశ్రమ ఏర్పాటుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని పరిశీలించాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అవసరమైన అపారమైన వనరులు ఏపీలో ఉన్నాయని, ఒకసారి పర్యటించాలని సీఎం విజ్ఞప్తి చేయగా.. అగ్తియా సీఈవో సానుకూలంగా స్పందించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీతో జరిగిన సమావేశంలో.. ఏపీలో మాల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెడుతున్న పెట్టుబడులపై చర్చించారు. యూఏఈకి చెందిన సంస్థలతో ఏపీలో పెట్టుబడులు పెట్టించేందుకు సహకరించాలని యూసఫ్ అలీని సీఎం కోరారు.

**పెట్రో కెమికల్ రంగంలో..**

దక్షిణాసియాలో సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం ఉన్న ఏపీ.. ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని చంద్రబాబు స్పష్టం చేశారు. అబూధాబీలోని అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఏ స్క్వేర్‌లో అబూధాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ఆయన సమావేశమయ్యారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువుగా ఉన్నట్లు తెలిపారు. సదరు కంపెనీ–ఏపీ మధ్య సాంకేతిక సహకారంపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. అనంతరం అబూధాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ42 సీఈవో మన్సూర్ అల్ మన్సూరీతోనూ సీఎం సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని వారికి తెలిపారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 సంస్థను.. ఏఐ డేటాసెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

**రెండో రోజు 9 సమావేశాలు..**

రెండో రోజు పర్యటనలో చంద్రబాబు అబూధాబీలో ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో మొత్తం 9 సమావేశాలు నిర్వహించారు. అనంతరం యాస్ ఐలాండ్‌లోని పర్యాటక ప్రాజెక్టులను సీఎం బృందం సందర్శించింది. చంద్రబాబు గౌరవార్థం భారత కాన్సుల్ జనరల్ తన నివాసంలో గురువారం రాత్రి ఏపీ బృందానికి విందు ఇచ్చారు.

# ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెట్టి వికృతానందం

-మొదటిపేజీ తరువాయి



ప్రకటించారు. చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఉద్యోగులు కళ్లెర్ర చేస్తే ఆ జీవోలను సవరించారు. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు ఠంఛన్‌గా జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తామన్నాడు. ఎన్నికల తర్వాత అలా ఒక్క నెల మాత్రమే ఇచ్చాడు. ఇవాళ ఏ తేదీల్లో జీతాలు వేస్తారో తెలియడం లేదు. మా ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ పరిస్థితులు ఉన్నా.. ఏ రోజూ కూడా ఉద్యోగుల జీతాల విషయంలో ఇబ్బందులు పడే పరిస్థితి తేలేదు. మా పరిస్థితుల్లో చంద్రబాబు ఉండి ఉంటే.. రాష్ట్రం కోవిడ్‌తో అతలాకుతలం అయిపోయింది.. మీరు రెండు నెలలు జీతాలు వదిలేసుకోండి.. రాష్ట్రం కోసం కాంట్రిబ్యూట్ చేయండ(విరాళంగా ఇవ్వండి)ని పిలుపునిచ్చేవాడు కచ్చితంగా.

మేము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఐఆర్ ఇచ్చాం. ఉద్యోగుల జీతాలు పెంచాం. 2019 మే 30న ప్రమాణ స్వీకారం చేస్తే.. జూన్ 8న 27 శాతం ఐఆర్ ఇచ్చాం. జూలై 1 నుంచి అమలుచేశాం. అది ఉద్యోగస్తులపట్ల మాకున్న కమిట్‌మెంట్. మా ప్రభుత్వ హయాంలో 52 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశాం. కాంట్రాక్టు ఉద్యోగస్తులను కూడా రెగ్యులరైజ్ చేయడం మొదలు పెట్టాం. 10,117 మందిని గుర్తించాం. వీళ్లలో 3,400 మందిని రెగ్యులరైజ్ చేశాం. మిగిలిన వారిని కూడా రెగ్యులరైజ్ చేసేందుకు సిద్ధం చేసినప్పటికీ ఎన్నికల కోడ్ వల్ల చేయలేకపోయాం. వాళ్లను ఇప్పుడు చంద్రబాబు రెగ్యులరైజ్ చేయడంలేదు. కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇచ్చి జీతాలు పెంచడమే కాదు.. వారికి ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇచ్చేలా మేము సర్క్యులర్ జారీ చేశాం.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తి పలికి, దళారీ వ్యవస్థను తీసేసి వాళ్ల బతుకులు మార్చాలనే ఉద్దేశంతో అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్)ను ఏర్పాటుచేసి లక్ష మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు వచ్చేటట్టుగా మేలు చేశాం. ఈ రోజు ఆప్కాస్‌ను చంద్రబాబు నీరుగారుస్తున్నారు.

చివరికి ఆలయాల్లో శానిటేషన్ కాంట్రాక్టు పనులను చంద్రబాబు బంధువు భాస్కరనాయుడుకు అప్పగించారు. మా హయాంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు పెంచాం. మేము రాక ముందు ఏడాదికి వారి వేతనాలు రూ.1,100 కోట్లు ఉండగా.. మేము అధికారంలోకి వచ్చాక ఏడాదికి రూ.3,300 కోట్లు చెల్లించాం. ఇప్పుడు చంద్రబాబు సచివాలయాల ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, ఆప్కాస్ వల్ల జీతాలు ఇవ్వడం కష్టంగా ఉందని కొత్త కొత్త స్టోరీలు చెబుతున్నారు. అంటే 52 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులతో పాటు లక్ష మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, లక్షా 35 వేల మంది సచివాలయ ఉద్యోగులపై ఆయన కన్ను పడింది. వీళ్లను క్లీన్ చేస్తే మిగిలిన వారిని కూడా నెమ్మదిగా తప్పించేయొచ్చన్నది చంద్రబాబు ఆలోచన.

ఎన్నికల్లో తీపి తీపి మాటలతో ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వారిని మోసం చేసి నడిరోడ్డున నిలబెట్టి వికృతానందం పొందుతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కుప్పిగంతులు, పిల్లి మొగ్గలు వేస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రుబాబు ప్రచారంలో పీక్.. వాస్తవాలు చాలా వీక్' అనడానికి ఉద్యోగులకు ఇచ్చిన డీఏనే ఉదాహరణ అంటూ ఎత్తిచూపారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోందని.. జనవరి 2024, జూలై 2024, డిసెంబర్ 2024, జూన్ 2025.. ఇలా నాలుగు డీఏలు పెండింగ్‌లో పెట్టారని గుర్తుచేశారు. ఒక్క డీఏ కూడా ఇవ్వకపోవడంతో ఉద్యోగులు రోడ్డెక్కిన తర్వాత అనేక డ్రామాలు చేస్తూ ఒక్క డీఏ ప్రకటించాడు తప్ప.. ఇంత వరకూ ఇచ్చింది లేదన్నారు. ఉద్యోగులను చంద్రబాబు తరహాలో మోసం చేసిన సీఎం చరిత్రలో ఎవరూ లేరంటూ మండిపడ్డారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతోపాటు వారి వేతనాలను పెంచామని.. దీనివల్ల వారి వేతనాలు ఏడాదికి రూ.1100 కోట్ల నుంచి రూ.3,300 కోట్లకు పెరిగాయని వివరించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి.. 52 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని గుర్తు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు%–%వలంటీర్ల వ్యవస్థ ద్వారా లంచాలకు తావు లేకుండా ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలను అందించి చూపించామని చెప్పారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**డీఏ అరియర్స్ రిటైర్ అయ్యాక ఇస్తారా?**

మా ప్రభుత్వ హయాంలో కోవిడ్ లాంటి కష్టకాలంలో ఉన్నా కూడా ఉద్యోగుల విషయంలో వెనకడుగు వేయలేదు. మామూలుగా ఐదేళ్లలో 10 డీఏలు ఇవ్వాలి. కానీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 11 డీఏలు ఇచ్చాం. చంద్రబాబు అంతకు ముందు 2014%–%19 మధ్య కేవలం 8 డీఏలు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక నాలుగు పెండింగ్ ఉంటే ఒకటి ఇస్తానన్నాడు.. ఆ ఒకటి కూడా డీఏ అరియర్స్ రిటైర్ అయ్యాక అన్నాడు. పెన్షనర్లకు డీఆర్ రెండేళ్ల తరువాత 2027%–%28లో ఇస్తానని ప్రకటించాడు. చంద్రబాబు ఇచ్చిన జీవోపై ప్రతి ఉద్యోగి తిట్టడం మొదలు పెట్టడంతో ఆ జీవో సవరించారేగానీ ఇంతవరకు పైసా ఇచ్చింది లేదు.

పోలీస్ సోదరులకు ఇచ్చే సరెండర్ లీవ్స్ 4 పెండింగ్‌లో పెట్టారు. ఒక్కో సరెండర్ లీవ్‌కు రూ.210 కోట్లు అవుతుందనుకుంటే.. అందులో రూ.100 కోట్లు ఇప్పుడిస్తాడట (అదీ ఇవ్వలేదు).. మిగిలిన రూ.100 కోట్లు జనవరిలో ఇస్తానని చెప్పాడు. ఇస్తానన్న దాంట్లో రూపాయి ఇవ్వలేదు.. మరి దీన్ని చూసి ఉద్యోగులంతా పండగ చేసుకోవాలంట. ఎలా సంబరాలు చేసుకోవాలి? టీడీపీ మేనిఫెస్టోలో ఉద్యోగుల గౌరవాన్ని పునఃప్రతిష్ట చేస్తానని హామీ ఇచ్చాడు. తీరా ఇవాళ చూస్తే పచ్చ బిళ్లలు వేసుకొని గవర్నమెంట్ ఆఫీసుల్లోకి వెళ్లి.. టీడీపీ వాళ్లు ఉద్యోగులపై దాడులు చేస్తున్నారు. ఏమైనా అంటే పొలిటికల్ గవర్నెన్స్ అని నిర్మొహమాటంగా చెబుతున్నారు.

**కుట్రపూరితంగానే పీఆర్సీ వేయడం లేదు**

ఇవాళ ఉద్యోగులకు జీపీఎస్ లేదు, ఓపీఎస్ లేదు.. త్రిశంకుస్వర్గంలో ఉన్నారు. మరో వైపు మేము తెచ్చిన జీపీఎస్‌ను కొనియాడుతూ కేంద్ర ప్రభుత్వం దగ్గర్నుంచి అనేక రాష్ట్రాలు దాన్ని స్వీకరించి, అమలు చేస్తూ ముందుకుపోతున్నాయి. ఎన్నికలప్పుడు ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ ఇస్తామన్నాడు. ఎన్నికలు అయిపోయాయి.. ఐఆర్ మాట దేవుడెరుగు.. పీఆర్సీ మరీ దారుణం. మేము నియమించిన పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను బలవంతంగా వెళ్లగొట్టాడు. కొత్త పీఆర్సీ చైర్మన్‌ను నియమించలేదు. కొత్త పీఆర్సీ వేస్తే ఎక్కడ ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందో అన్నది చంద్రబాబు దుగ్ధ. ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసం అయితే.. న్యాయంగా, ధర్మంగా ఉద్యోగులకు జీతాలు పెరగకుండా అడ్డుకోవడం అన్నింటికంటే దుర్మార్గం. ఉద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్‌లు, ఏపీ జీఎల్ఐలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లు, సరెండర్ లీవ్స్ అన్నీ కలిపి దాదాపు రూ.31 వేల కోట్ల బకాయిల గురించి చంద్రబాబు మాట్లాడడు.

ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు ఠంఛన్‌గా జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తామన్నాడు. ఎన్నికలైన తర్వాత ఒక నెల మాత్రమే అలా ఇచ్చాడు. మరో వైపు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయి. మా పథకాలన్నీ రద్దయిపోయాయి. ఇచ్చే పథకాలే అరకొర. వాటిలో కూడా అవుట్ సోర్సింగ్ వాళ్లకు ఇచ్చేందుకు చంద్రబాబుకు మనసు రావడం లేదు. అధికారంలోకి రాగానే వలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేలు కాదు..రూ.10 వేలకు పెంచేస్తామన్నాడు. ఎన్నికల్లో వాడుకున్నాడు. ఎన్నో కుట్రలు చేశాడు. ఎన్నికల తర్వాత ఏకంగా ఆ ఉద్యోగాలన్నీ పీకేసి, 2.66 లక్షల మందిని రోడ్డున పడేశాడు.

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ**

' చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మా హయాంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చాం. వాటిలో ఏడు పూర్తి చేశాం. మిగిలిన 10 కళాశాలలు పూర్తి చేయాల్సి ఉంది. వీటి కోసం కేటాయించిన రూ.8 వేల కోట్లకు గాను రూ.3వేల కోట్లు ఖర్చు చేశాం. ఏడాదికి రూ.1,000 కోట్లు చొప్పున ఖర్చు చేస్తే మిగిలిన మెడికల్ కళాశాలలన్నీ పూర్తయ్యేవి. కానీ వాటిని పూర్తి చేయడం ఇష్టం లేక.. సగంలో కట్టిన ఈ కళాశాలలను స్కామ్‌లు చేస్తూ అమ్మడానికి సిద్ధమయ్యారు.

' మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నవంబర్ 22వ తేదీ వరకు కొనసాగుతోంది. ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అక్టోబర్ 28వ తేదీన ప్రతి నియోజకవర్గ కేంద్రంలో, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చాం. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన ఈ కోటి సంతకాలను నవంబర్ 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న జిల్లాల నుంచి విజయవాడకు పంపిస్తారు. ఆ తర్వాత గవర్నర్ అపాయింట్‌మెంట్ తీసుకొని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు ఏ విధంగా రిఫరెండం ఇచ్చారో కోటి సంతకాల ద్వారా తెలియజేస్తాం.

**విద్య, వైద్యం, గవర్నెన్స్.. అన్నీ తిరోగమనమే**

' ఉద్యోగులకు చంద్రబాబు చేసింది ఏమీ లేదు. కనీసం ప్రజలకైనా ఏమైనా చేస్తున్నాడా అంటే అదీ లేదు. విద్య, వైద్యం, వ్యవసాయం, గవర్నెన్స్, లా అండ్ ఆర్డర్ మొత్తం అన్నీ తిరోగమనమే. స్కూల్స్‌లో నాడు%–%నేడు పనులు ఆగిపోయాయి. గోరుముద్ద నాణ్యత పోయింది. 3వ తరగతి నుంచి చెప్పే టోఫెల్ క్లాసులు ఎత్తేశారు. ఇంగ్లిష్ మీడియం చదువులు గాలికెగిరిపోయాయి.

8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌లు ఆగిపోయాయి. అమ్మఒడి అరకొరగా మిగిలిపోయింది. విద్యాదీవెన, వసతి దీవెన ఆగిపోయింది. ఏడు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్. ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.650 కోట్ల నుంచి రూ.700 కోట్లు చొప్పున రూ.4,500 కోట్లు నుంచి రూ.4,900 కోట్లు విడుదల చేయాలి. కానీ ఈయన ఇచ్చింది రూ.700 కోట్లే. వసతి దీవెన రూ.2,200 కోట్లు ఇవ్వాలి. రూపాయి కూడా ఇచ్చింది లేదు.

' వైద్య రంగంలో చూస్తే రూ.25 లక్షల వరకు పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ వారికి ఆరోగ్య భద్రత కల్పించే ఆరోగ్యశ్రీని నీరుగార్చారు. ఈ పథకానికి నెలకు రూ.300 కోట్లు ఖర్చవుతుంది. 17 నెలలకు దాదాపు రూ.5,100 కోట్లు ఇవ్వాలి. కానీ రూ.వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు. రూ.4 వేల కోట్ల బకాయిలు పెట్టారు. దీంతో వైద్యం అందించలేక నెట్‌వర్క్ ఆస్పత్రులు చేతులెత్తేసాయి. ఈ రోజు వాళ్లు విజయవాడలో ధర్నా చేసే పరిస్థితి ఏర్పడింది. పేద వాడికి ఆరోగ్య భరోసా ఇవ్వాల్సిన ఈ ఆస్పత్రులు..పేదవాడిని వదిలేసి చంద్రబాబు పుణ్యమా అని ఆందోళనకు దిగాయి.

ఆరోగ్య ఆసరా గాలికెగిరిపోయింది. 104, 108.. కుయ్..కుయ్..కుయ్ అంటూ రావాల్సిన ఈ అంబులెన్స్‌ల నిర్వహణను రూ.5 కోట్ల టర్నోవర్ కూడా లేని చంద్రబాబు మనిషికి ఇచ్చారు. ఇలా అయితే 104, 108 సర్వీసులు ఇంకేమి నడుస్తాయి? విలేజ్ క్లినిక్‌లు, పీహెచ్‌సీలు, జిల్లా ఆస్పత్రులు గాలికెగిరిపోయాయి. జీరో వేకెన్సీ రిక్రూట్‌మెంట్ పాలసీ అటకెక్కింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డబ్ల్యూహెచ్‌వోజీఎంపీ ప్రమాణాల మేరకు మందులు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు ఆ మందులు దేవుడెరుగు కనీసం దూదికి కూడా దిక్కు లేదు.

## నిండా ముంచిన వాన

-మొదటిపేజీ తరువాయి

గంటల్లో 330.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నెల్లూరు జిల్లాలో కురిసిన వర్షాలకు పెన్నానదికి భారీస్థాయిలో నీరు చేరుతోంది. వరి, వేరుశనగ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

**పొంగుతున్న వాగులు.. నిలిచిన రాకపోకలు**

ప్రకాశం జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా రాచర్ల మండలంలో 8.5 సెం.మీ. కురిసింది. ఐదు మండలాల్లో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించారు. పెద్దదోర్నాల మండల పరిధిలోని తీగలేరు, ఇసుక చింతలవాగు, దొంగలవాగు, రాళ్లవాగులు పొంగటంతో వై.చర్లోపల్లి, గంటవానిపల్లె, మర్రిపాలెం తదితర గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు పంటల్ని దెబ్బతీస్తున్నాయి. రొంపిచెర్ల మండలంలో టమాట పంట పూర్తిగా దెబ్బతింది. తిరుపతి జిల్లాలో 33.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. వైఎస్సార్ కడప జిల్లాలో 2,711 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు పరిసర మండలాల్లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. బుక్కరాయసముద్రంలో 72 మి.మీ వర్షపాతం నమోదైంది. ఏలూరు జిల్లాలో గురువారం కుండపోత వర్షం కురిసింది. కలిదిండిలో 7.82 సెం. మి. అత్యధిక వర్షపాతం నమోదైంది. చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట మండలాల్లో వాగులు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయానికి సగటు వర్షపాతం 13.5 మి.మీ.గా నమోదైంది. పశ్చిమ గోదావరి జిల్లాలో గురువారం 23.9 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది.

**వాగులో పడి వ్యక్తి మృతి**

జీవనోపాధి నిమిత్తం వాగు దాటి కావలి వెళ్లాలనుకున్న వ్యక్తి బైక్‌తో పాటు గల్లంతై మృతి చెందాడు. ఈ ఘటన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలంలో జరిగింది. చామదాలకు చెందిన దంపూరు మల్లికార్జున (45) తన గ్రామం నుంచి బైక్‌పై కావలికి గురువారం బయల్దేరాడు. నేరెళ్ల వాగు దాటుతుండగా బైక్‌తో పాటు ఆయన చప్టా పైనుంచి వాగులో పడిపోయాడు. సమాచారం అందుకున్న జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నీసా ఘటనాస్థలానికి చేరుకుని సిబ్బంది, స్థానికులతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని రప్పించి వారి సాయంతో 6 గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా, మల్లికార్జున కావలిలోని పూల దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య గోవిందమ్మ, కుమార్తె (6) ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించారు.

## తుని లైంగిక దాడి నిందితుడి ఆత్మహత్య

తుని

కాకినాడ జిల్లా తుని మండలం జగన్నాథగిరి గురుకుల పాఠశాల విద్యార్థిని(13)పై లైంగిక దాడికి యత్నించిన టీడీపీ నాయకుడు తాటిక నారాయణరావు (62) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు కథనం ప్రకారం... విద్యార్థినిపై లైంగిక దాడి యత్నానికి సంబంధించి తుని కొండవారపేటకు చెందిన నారాయణరావుపై పోలీసులు బుధవారం ఉదయం కేసు నమోదు చేశారు. సాయంత్రం 5 గంటలకు అరెస్టు చేశారు. వైద్య పరీక్షల అనంతరం రాత్రి 10.30 సమయంలో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు రూరల్ స్టేషన్ నుంచి పోలీసులు ఎస్కార్ట్‌తో తుని బయల్దేరారు. ఈ క్రమంలో బహిర్భూమికి వెళ్లాలని నారాయణరావు చెప్పడంతో మార్గంమధ్యలో కోమటిచెరువు వద్ద వాహనం ఆపారు. జోరుగా వాన కురుస్తుండడంతో ఎస్కార్ట్ సిబ్బంది చెట్టు కింద నిల్చున్నారు. నారాయణరావు చెరువు వద్దకు వెళ్లాడు. కొంతసేపటికి పెద్ద శబ్దం వినిపించడంతో ఎస్కార్ట్ సిబ్బంది వెళ్లి చూశారు. నారాయణరావు కనిపించలేదు. చెరువులో దూకి పారిపోయాడా? ప్రమాదవశాత్తు జారిపడ్డాడా? అనే అనుమానంతో గాలింపు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అర్ధరాత్రి వరకు వెదికినా నారాయణరావు ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం గజ ఈతగాళ్లను రప్పించి, చెరువులో వలలు వేశారు. క్విక్ క్యూఆర్‌టీ టీమ్ చెరువు చుట్టూ గాలించింది. ఉదయం నారాయణరావు మృతదేహం లభించింది. పోలీసులు మృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## అటవీ భూముల సేకరణపై జాతీయ వన్యప్రాణి బోర్డుకు నివేదిక

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షతన రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. మన్యంలో ఏనుగుల సంచారం వల్ల పంట, ప్రాణ నష్టాలపై నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణానికి అటవీ భూములతోపాటు ఎకో సెన్సిటివ్ జోన్, టైగర్ జోన్ పరిధిలోని భూములు సేకరించాల్సి ఉందని అధికారులు వివరించారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకోవాల్సిన అటవీ అనుమతులు, ఉత్తరాంధ్రలో మనుషులు, జంతువుల మధ్య జరుగుతున్న సంఘర్షణలను తగ్గించే చర్యలపై చర్చించారు. ఈనెల 29న ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జాతీయ వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.నాయక్, పీసీసీఎఫ్ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పి.వి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**స్టాండింగ్ కమిటీ సమావేశానికి ప్రతిపాదనలివి..**

బద్వేల్– నెల్లూరు మధ్య 67వ నంబరు జాతీయ రహదారి కోసం 34.67 హెక్టార్ల అటవీ భూమి అవసరం. ఈ ప్రాంతం ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్నందున ఈ భూముల బదిలీ అనుమతికి వినతి.

బెంగళూరు– కడప– విజయవాడ ఎక్స్‌ప్రెస్ కారిడార్ కోసం నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు ఫారెస్ట్‌తో పాటు, శ్రీవెంకటేశ్వర నేషనల్ పార్కు నుంచి 40.86 హెక్టార్ల భూమి బదిలీకి అనుమతుల కోసం నివేదిక.

రాష్ట్రంలో అరుదుగా కనిపించే కీటకమైన తిరుమలలోని లిమ్నియేసి బ్లూ టైగర్ సీతాకోక చిలుకను రాష్ట్ర సీతాకోక చిలుకగా గుర్తించాలని ప్రతిపాదన.

## ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరక్కూడదు

అమరావతి/నెల్లూరు

తీవ్ర అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలపై గురువారం దుబాయ్ నుంచి సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రంగా ప్రభావితమైన నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులను ఆరా తీశారు. 'అధికారులు అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాలి. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. పునరావాస కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలి. పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని దిశానిర్దేశం చేశారు.

**వర్షాలపై మున్సిపాలిటీల్లో కాల్‌సెంటర్లు: మంత్రి నారాయణ**

ఎడతెరపి లేని వర్షాలతో పట్టణాలు, నగరాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను మంత్రి పి.నారాయణ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

### మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో
## చింతూరు పరిసరాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు





**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మన్యం జిల్లాలో ఎటువంటి అవంచనియ ఘటనలు జరగకుండా ఉండడానికి ముందు గానే తమ వ్యవస్థను అప్రమత్తం చెయ్యడానికి ఆదేశాలు జారీ చేశారు. చింతూరు మండలంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. చింతూరు మీదుగా వెళ్లే ప్రతి ఆర్టీసీ బస్సులను, ద్విచక్ర వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మన్యం ప్రాంతలైన తెలంగాణ, ఆంధ్ర, ఒడిస్సా, ఛతిష్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడం తో ఎటువంటి అలజడులు జరగకుండా చింతూరు ఎస్ఐ రమేష్ ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత దృశ్య చింతూరు నుండి భద్రాచలం వెళ్లే వాహనాలను చింతూరు నుండి కూనవారం మీదుగా మళ్లిస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి యంత్రాలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరచుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల కృష్ణ, ఎస్ ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : బిఏఎస్ఐ రామకృష్ణ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు నని ఏఎస్ఐ రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగభవాని ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్పి శ్రీకాంత్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రామకృష్ణ బృందం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ గేమ్స్, విద్యార్థుల హెయిర్ కటింగ్, క్రమశిక్షణ, గంజాయి, ఈజీటింగ్ వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. మహిళా కానిస్టేబుల్ జ్యోతి మాట్లాడుతూ బాలికల మీద జరుగుతున్న అత్యాచారాలను వివరిస్తూ "శక్తి యాప్" ప్రయోజనాలను బాలికలకు వివరిస్తూ విద్యార్థినిలు, మహిళా ఫోన్స్ నందు శక్తి యాప్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ రాము, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామకృష్ణ, మధు, నాగేశ్వరరావు, చంద్రబోస్, జాకోరాజ్, చిన్నారావ్, లక్ష్మీ ప్రసన్న, లింగేశ్వరి, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మద్దాలకు పెందుర్తి అభిరామ్ పరామర్శ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీనియర్ కూటమి నాయకులు మద్దాల కొండలరావును గురువారం రాజానగరం టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ పరామర్శించారు. మద్దాల కొండలరావు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం గృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కొండలరావుని పరామర్శించి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అభిరామ్ ధైర్యం చెప్పారు. అభిరామ్ తో పాటు మిర్తిపాడు టిడిపి నాయకులు వాకలపూడి రామకృష్ణ, సీతానగరం టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో పోస్టల్ సర్వీసులపై భారీ రోడ్ షో

### గ్రామీణ బ్యాంకింగ్‌పై విస్తృత అవగాహన







**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోకవరంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు పోస్ట్ ఆఫీసుల ద్వారా అందిస్తున్న వివిధ బ్యాంకింగ్ సేవలు, చిన్న మొత్తాల పొదుపు పథకాలుమరియుసంక్షేమపథకాలపై అవగాహన కల్పించేందుకు పోస్టల్ డిపార్ట్‌మెంట్ఆధ్వర్యంలో ఈరోజుభారీరోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. తాతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సబ్ డివిజన్‌కు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు బీపీఎం లు అందరూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో, ఇన్‌స్పెక్టర్ శ్రీ తాతు నాయుడు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు దిశానిర్దేశం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పోస్టల్ జీవిత బీమా చిన్న మొత్తాల పొదుపు పథకాలు సుకన్య సమృద్ధి,ఆర్ డి,మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలను సమర్థవంతంగా అందించాల్సిన ప్రాముఖ్యత మరియు బాధ్యతను వివరించారు. ఐపీపీబీ గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా అందించబడుతున్న గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం కనీసం 399 వార్షిక ప్రీమియంతో ప్రారంభమై (ప్యాకేజీని బట్టి) ?15 లక్షల వరకు బీమా కవరేజీనిఅందిస్తుంది. ప్రమాదవశాత్తు సంభవించే మరణం, శాశ్వత అంగవైకల్యం లేదా పాక్షిక అంగవైకల్యానికి ఆర్థిక సహాయం అందించడం. ప్రజలందరూ ఈ తక్కువ ప్రీమియంతో అధిక కవరేజ్ ఉన్న పాలసీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తృతం చేసి,ప్రతి ఇంటికి పోస్టల్ సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# విద్యార్థిని, మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు

### నగరంలో మద్యం అమ్మకాల వలన అఘాయిత్యాలు కారణం : మాజీ ఎంపీ మార్గాని భరత్
### జాంపేట బాలికల వసతి గృహం ఎదురుగా జోరువానలో భరత్ ఆధ్వర్యంలో ధర్నా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ అసమర్థ అరాచక పాలనలో రాష్ట్రంలో నిత్యం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని మాజీ ఎంపీ,రాజమండ్రి సిటీ వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు. మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజమండ్రి గణేష్ చౌక్ బాలికల వసతి గృహంలోని విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసన వ్యక్తం చేస్తూ గురువారం వసతి గృహం వద్ద భరత్ ఆధ్వర్యంలో ధర్నా జరగింది. జోరున వర్షం కురుస్తున్నా వైసీపీ శ్రేణులు ధర్నా చేసి టీడీపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం హయాంలో రోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని, తెలియకుండా ఇంకా ఎన్నో జరుగుతున్నాయని ఆరోపించారు. 24 గంటలూ మద్యం విక్రయించి తాగించడం వల్ల మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. రాజమండ్రి సిటీలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతకానితనం వల్ల నియోజకవర్గంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడే ఒక మహిళను ప్రేమ పేరుతో నమ్మించి మోసగించి గర్భవతిని చేసి తర్వాత గర్భంలో పిండాన్ని చిదిమేశారని మార్గాని భరత్ మండిపడ్డారు. ఇప్పుడు బాలికల వసతి గృహంలోని విద్యార్థినిని దీపావళి రోజు బయటకు తీసుకువెళ్ళి అత్యాచారం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు రక్షణ లేదని ఇదంతా ఈవీఎం ఎమ్మెల్యే చేతకాని తనం వల్లనే జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ధర్నాకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా వైసీపీ శ్రేణులు తమ ఆందోళన కొనసాగించాయి.

# అత్యాచార బాధిత కుటుంబానికి అనుశ్రీ భరోసా

### జీజీహెచ్‌లో పరామర్శించిన అనుశ్రీ సత్యనారాయణ బృందం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ పదో తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని జనసేన రాజమహేంద్రవరం నగర నియోజకవర్గ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక కుటుంబ సభ్యులను బుధవారం సాయంత్రం ఆయన పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరొక సారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఇప్పటికే రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శివ గణేష్ తో మాట్లాడామన్నారు. నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.. ఇది హేయమైన చర్య. దీనిని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు. కాకినాడ జిల్లా తునిలో జరిగిన ఘటన సైతం కలవరపెట్టిందన్నారు. ఇలాంటి ఘటనల్లో నిందితులకు కఠిన శిక్ష పడాలన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హాస్టల్లో పిల్లలు ఉన్నప్పుడు వారు వెళ్తేనే పిల్లల్ని పంపించాలని స్పష్టంగా చెప్పాలన్నారు. వార్డెన్లు నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ఎవరుపడితే వారితో పిల్లల్ని పంపకూడదన్నారు. తల్లితండ్రులు ఎక్కడో ఉంటారు కాబట్టి బాలికల సంరక్షణలో వార్డెన్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గంటా స్వరూప ఏపీ టూరిజం డైరెక్టర్, గుత్తుల సత్యనారాయణ జనసేన పార్టీ సిటీ ఉపాధ్యక్షులు, వీరబాబు సిటీ ప్రధాన కార్యదర్శి, శ్యాంసుందర్ సిటీ కార్యదర్శి,యువ నాయకులు బయ్యపునీడి సూర్య, ఎండోమెంట్స్ డైరెక్టర్స్ షాలిని, గౌతమి, వీర మహిళలు సూర్య కుమారి, కూరపాటి నాగశ్రీ జన సైనికులు పాల్గొన్నారు.

# బాలిక అత్యాచారం కేసులో నిందితులు అరెస్ట్

### లాడ్జి ఓనర్లు మైనర్లకు లాడ్జి రూమ్‌లు అద్దెకు ఇస్తే కేసు నమోదు చేస్తాం - సౌత్ జోన్ డీఎస్పీ ఎస్.భవ్య కిషోర్ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు రాజమహేంద్రవరం సౌత్ జోన్ డి.ఎస్.పి. ఎస్. భవ్య కిషోర్ పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆమె మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ సాయంత్రం రాజమండ్రి గణేష్ చౌక్ లో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో ఉంటున్న ఓ మైనర్ విద్యార్థి దీపావళి సామాన్లు కొనడానికి బయటకు వెళ్ళిందని తెలిపారు. ఆ బాలికకు ముందుగా పరిచయం ఉన్న పాము అజయ్ అనే వ్యక్తి అతని స్నేహితుడు అక్కడికి వచ్చి భాదితురాలుకు మాయమాటలు చెప్పే మోటార్ సైకిల్ కి తీసుకెళ్లినట్లు వివరించారు. ఆమెను రాజమహేంద్రవరం,ఆల్కాట్ గార్డెన్స్, రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ గురు రెసిడెన్సి (లాడ్జి) కి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారిలో ఒక వ్యక్తి లాడ్జి క్రింద ఉండగా, రెండవ వ్యక్తి అయిన అజయ్ లాడ్జి రూంలోకి తీసుకెళ్లి ఆ మైనర్ బాలిక పై అత్యాచారం చేశాడని పేర్కొన్నారు. అనంతరం ఆ బాధితురాలిని ఆమె వసతి గృహము వద్ద వదిలి వెళ్ళినట్లు తెలిపారు. ఆ భాదితురాలి ప్రవర్తన గమనించిన వసతి గృహ నిర్వాహకురాలు, జరిగిన విషయమును తెలుసుకుని వారి తల్లిదండ్రులకు సమాచారము ఇచ్చినట్లు వివరించారు. తల్లిదండ్రులు వచ్చి విషయమును భాదితురాలిని అడిగి తెలుసుకున్న తర్వాత పోలీస్ స్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేశారని తెలిపారు. మేరకు 137(2),65(1) రెడ్ విత్ 3(5) పిఎన్ఎస్ మరియు సెక్షన్స్ 3(ఎ)రెడ్ విత్ 4 ఆఫ్ పోక్సో చట్టంగా రెండవ పట్టణ పోలీసు స్టేషన్, రాజమహేంద్రవరం నందు ఇన్స్పెక్టర్ పి.శివ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిశోర్ ఉత్తర్వుల మేరకు సౌత్ జోన్ డిఎస్పీ ఎస్ . భవ్య కిషోర్ సారథ్యంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. శివ గణేష్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.ఎన్.వి.ఎస్. శ్యాం సుందర్, సిబ్బంది సహాయముతో ఈ కేసులో ముద్దాయిలు ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన పాము అజయ్,రావులపాడు గ్రామానికి చెందిన కాగితపల్లి సత్యస్వామి అనే యువకులను 22వ తేదీ సాయంత్రం 5 గంటల సమయములో రాజమహేంద్రవరం, రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా అనుమానాస్పదముగా తిరుగుతుండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను 5వ ఏ.జె. ఎఫ్.సి.ఎం. కోర్ట్ లో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ముద్దాయిలను కేసు నమోదు చేసిన 24 గంటల లోపు ప్రతిభ కనబరిచి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. శివ గణేష్ ను, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు శ్యాం సుందర్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెచ్ సి 1790 బి.ఎన్.వి వి భానుమూర్తి, పి సి 1357 ఎస్ కే రబ్బాని, పి సి 1363 పి. మహేష్ కుమార్, పి సి 1358 యు. నాగబాబు, పి సి 1079 కె. బాల సుబ్రహ్మణ్యంలను తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిశోర్ అభినందించినట్లు తెలిపారు. ఈ కేసు నమోదు అయిన వెంటనే పట్టణములో ఉన్న అన్ని బాలికల వసతి గృహముల నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వమని సంభందిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. శక్తీ టీం లను అన్ని బాలికల వసతి గృహముల వద్దకు పంపి వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. లాడ్జి ఓనర్లు అందరికి మైనర్ బాలురు, బాలికలకు రూములు ఇవ్వవద్దని హెచ్చరించారు. మైనర్ బాలురకు, బాలికలకు లాడ్జి రూములు ఇచ్చిన ఓనర్ల మీద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎడిటర్ వాయిస్

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

మనిషి జీవితానికి మూలం ఆహారం. జీవన శక్తి, ఆరోగ్యం, ఆయుష్షు అన్నీ ఆహారం పైనే ఆధారపడి ఉంటాయి. ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారం మన శరీరానికి శక్తినిస్తుంది, మనసుకు సమతుల్యతను ప్రసాదిస్తుంది. ఈ ఆహార ప్రాధాన్యతను గుర్తుచేసే రోజే జాతీయ ఆహార దినోత్సవం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న దేశ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారం, ఆహార భద్రత పట్ల అవగాహన కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకుంటారు. ఇది 1945లో ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రారంభమైంది. భారతదేశం దీనికి విస్తరణగా అక్టోబర్ 24న జాతీయ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. 1950–60 దశకాల్లో దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ఆహార ధాన్యాల దిగుమతులపై ఆధారపడిన పరిస్థితి నెలకొంది. ఈ సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వం 1965లో హరిత విప్లవం కార్యక్రమాన్ని చేపట్టి వ్యవసాయోత్పత్తిని గణనీయంగా పెంచింది. 1970 నాటికి భారత్ ఆహార స్వావలంబన సాధించింది. 1951లో దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయిన ధాన్యం 51 మిలియన్ టన్నులుగా ఉండగా, 2023 నాటికి అది 329 మిలియన్ టన్నులకు చేరింది. గోధుమ, వరి, జొన్న, మక్క వంటి ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ టాప్ త్రయంలో స్థానం పొందింది. కానీ ఉత్పత్తి పెరిగినా ప్రజల్లో పోషకాహార లోపం ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారత దేశంలో ఐదేళ్ల లోపు పిల్లల్లో 35.5 శాతం వృద్ధి తగ్గిన వారు, 32.1 శాతం బరువు తక్కువగా ఉన్నవారు, మహిళల్లో 57 శాతం రక్తహీనతతో బాధపడు తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ శాతం మరింత ఎక్కువగా ఉంది. ఇది మన ఆహార అలవాట్లు, పోషక విలువల లేమి, ఆహార విద్య కొరత కారణంగా ఏర్పడిన దుస్థితి. మన ఆహారపు పద్ధతులు కాలక్రమేణా విపరీతంగా మారాయి. తరం మార్పుతో పాటు ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారాలు, ప్యాకేజ్డ్ పదార్థాల వాడకం పెరిగింది. పూర్వం గృహాల్లో సిద్ధం చేసే సహజ ఆహారం స్థానంలో నేడు జంక్ ఫుడ్‌కి ప్రాధాన్యం పెరిగింది. దీని ఫలితంగా ఊబకాయం, డయాబెటిస్, హైపర్ టెన్షన్, హృద్రోగాలు వంటి జీవనశైలి జనిత వ్యాధులు విస్తరించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023 నివేదిక ప్రకారం భారత దేశంలో 20 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 25 శాతం మందికి పైగా ఊబకాయ సమస్యతో బాధపడు తున్నారు. అదే సమయంలో పిల్లల్లో డయాబెటిస్ కేసులు కూడా గత దశాబ్దంలో రెండింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో జాతీయ ఆహార దినోత్సవం మనకు ఒక మేలుకొలుపు పిలుపు. ఆహారం కేవలం శారీరక అవసరం కాదు, అది ఒక సామాజిక, సాంస్కృతిక అంశం కూడా. భారతీయ ఆహార సంస్కృతి ప్రకృతితో ముడిపడి ఉంటుంది. తినే ముందు భోజనానికి నమస్కరించడం, పచ్చిమిరప, ఉప్పు, పెరుగు, నిమ్మరసం వంటి వాటిని సమతుల్యంగా వాడటం మన సాంప్రదాయం. ఉదయం తేలికపాటి ఆహారం, మధ్యాహ్నం పూర్తి భోజనం, రాత్రి తక్కువ భోజనం అనే పద్ధతి వైద్యపరమైన ఆధారాలపై నిర్మితమైంది. ఇవన్నీ మన పూర్వీకుల శాస్త్రీయ ఆహార చైతన్యానికి నిదర్శనం. భారతదేశంలో ప్రభుత్వం కూడా పోషకాహార లోపం నివారణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టింది. 1975లో ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్, 1995లో ప్రారంభమైన మిడ్డే మీల్ స్కీమ్, 2018లో ప్రవేశపెట్టిన పోషణ అభియాన్, 2021లో ప్రారంభమైన పోషణ 2.0 వంటి కార్యక్రమాలు పిల్లల, గర్భిణీ స్త్రీల, వృద్ధుల పోషక భద్రతకు సహకరించాయి. ఈ చర్యల వల్ల కొంతవరకు మెరుగుదల ఉన్నా, ఇంకా ప్రతి మూడు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా "సుస్థిర ఆహార వ్యవస్థ" అనే భావన ప్రాముఖ్యం పొందుతోంది. భవిష్యత్ తరాలకు సరిపడా ఆహారం అందేలా పర్యావరణానికి నష్టం కలగకుండా ఉత్పత్తి చేయడం దీని ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా భారతదేశం సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల ఉత్పత్తి, నీటి సంరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం వంటి పద్ధతులను ప్రోత్సహిస్తోంది. 2023ను ఐక్యరాజ్య సమితి "అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం"గా ప్రకటించడం ద్వారా చిరుధాన్యాల ప్రాధాన్యం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును పొందింది. రాగి, జొన్న, కొర్ర వంటి చిరుధాన్యాలు రక్తంలో చక్కెర నియంత్రణకు, జీర్ణక్రియకు, రోగనిరోధకశక్తి పెరుగుదలకు ఎంతో ఉపకరిస్తాయి. జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ ఆహార అలవాట్లను సమీక్షించు కోవాలి. తినే ఆహారం శరీరానికి ఎంత ఉపయోగ పడుతుందో తెలుసుకోవాలి. తల్లిదండ్రులు పిల్లలలో పోషకాహారం ప్రాధాన్యాన్ని చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి. పాఠశాలలు, కళాశాలలు ఈ దిశగా ఆహార విద్యను భాగంగా చేర్చాలి. ఫాస్ట్ ఫుడ్‌కు బదులు సహజ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పాలు, పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేయాలి. మన దేశంలో "ఆహారం



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జర్నలిస్టులకు ఆదర్శం జిఎస్ వరదాచారి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిసిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు. 'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రికా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం – 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి – 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963–64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964–1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 1980–1981 అధ్యక్షులుగా, 1980–81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975–78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976–78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం – సలహా సంఘ సభ్యత్వం – 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం – 1999–2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం– డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్క్రైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

# సేవా నిరతికి ప్రతిరూపం

కెప్టెన్ లక్ష్మీ సెహగల్ (అక్టోబర్ 24, 1914... జూలై 23, 2012) ప్రముఖ సంఘ సేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు. ఆమె భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ. ఆమె తండ్రి స్వామినాథన్ మద్రాసులో ప్రముఖ న్యాయవాది. ఆమె బ్రిటిష్ ఇండియాలోని మలబార్, మద్రాస్ ప్రెసిడెన్సీలో 1914 అక్టోబర్ 24న జన్మించారు. ఆమె తండ్రి స్వామి నాథన్, తల్లి అమ్ముకుట్టి/ అమ్ము. తల్లి ఎ.వి.అమ్ము కుట్టి సామాజిక సేవా కార్యకర్త. చిన్నతనం లోనే సెహగల్ విదేశీ వస్తు బహిష్కరణ, మధ్య నిషేధం వంటి జాతీయ పోరాటాలలో పాల్గొన్నారు. 1938 లో మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి., బి.ఎస్. గైనకాలజీ పూర్తయిన తరువాత 1940లో సింగపూర్ వెళ్లడానికి ముందు చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా పని చేశారు. అక్కడ భారతీయ నిరుపేదల వాడలో వైద్యశాల స్థాపించి, స్థానికంగా ఉన్న భారతీయ కార్మికులకు సేవలందించారు. అక్కడ ఆమె ఉన్న సమయంలో, భారత జాతీయ సైన్యం సభ్యులను కలిసే అవకాశం లభించింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించడం ప్రారంభించారు. ఆమె 1941లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయ యోధుడు రాష్ బెహారీ బోస్ ఏర్పాటు చేసిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌లో చేరారు. 1943 లో సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చినప్పుడు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఒక మహిళా రెజిమెంట్ ప్రారంభించడం గురించి మాట్లాడారు. ఆ సమయంలో లక్ష్మీ సెహగల్ సుభాష్ తో సమావేశ మయ్యారు. నేతాజీ నుండి 'రాణి ఆఫ్ ఝాన్సీ' రెజిమెంట్‌ను స్థాపించడానికి ఆదేశాన్ని పొందారు. ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలోని ఝాన్సీ రెజిమెంట్ కు ప్రాతినిధ్యం వహించారు. అలా ఆమె కెప్టెన్ లక్ష్మిగా మారి సేవలు అందించారు. డాక్టర్‌గా వైద్య సేవలు కూడా అంద జేశారు. ఆమెను 1945 లో బ్రిటిష్ సైన్యం అరెస్టు చేసింది. 1946 వరకు బర్మాలో ఉంచింది. ఆ తర్వాత ఆమెను ఇండియన్ నేషనల్ ఆర్మీ ట్రయల్స్ జరుగుతున్న సమయం లోనే ఇండియాకు పంపించారు. లక్ష్మీ సెహగల్ 1947లో లాహోర్ కు చెందిన కర్నల్ ప్రేమ్ కుమార్ సెహగల్ ను లాహోర్‌లో వివాహం చేసుకొని కాన్పూర్ లో స్థిరపడి కాన్పూర్ ప్రజలకు వైద్య సేవలందించారు. స్వాతంత్ర్యా నంతరం ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోషియేషన్ (ఐద్వా) ఉపాధ్యక్షు రాలిగా వివిధ



స్థాయిలలో సమాజ సేవకు అంకిత మయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1971లో లక్ష్మీ సెహగల్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)... సిపిఎంలో చేరిన ఆమె జీవితాంతం వరకు క్రియాశీలక సభ్యురాలిగా కొనసాగారు. 1971లో, సీపీఎం పక్షాన లక్ష్మీ సెహ్‌గల్ రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో, ఆమె బంగ్లాదేశ్ నుండి భారత దేశానికి వచ్చిన శరణార్థుల సంరక్షణలో సహాయ పడ్డారు.1981లో ఏర్పాటైన ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుల్లో ఆమె కూడా ఒకరు. అక్టోబరు %శ్రీ%984లో, శ్రీమతి ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో నగరంలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగినప్పుడు, ఆమె సిక్కు కుటుంబాలకు రక్షణగా నిలిచారు. తన ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాలకు, దుకాణదారులకు హాని జరగనివ్వలేదు. 1984 లో, గ్యాస్ విషాదం తర్వాత ఆమె వైద్య బృందంతో భోపాల్‌కు వెళ్లి సేవలు అందించారు. 1998లో ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం ప్రదానం చేయబడింది. 2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఎపిజే అబ్దుల్ కలాంకు వ్యతి రేకంగా వామపక్షాల మద్దతుతో వామపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే కలాం ఎన్నికల్లో విజయం సాధించారు. సామ్యవాదం, సామ్రాజ్య వాద వ్యతిరేకత, సమానత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి ఆదర్శాలకు ఆమె జీవితాంతం కట్టుబడి ఉన్నారు. 97 సంవత్సరాల వయసులో లక్ష్మీ సెహ్‌గల్ 2012, జూలై 23న కాన్పూర్‌లో మరణించారు. ఆమె మృతదేహాన్ని కాన్పూర్ మెడికల్ కాలేజీకి దానం చేశారు.

## 42 శాతంతో ఏం ప్రయోజనం?

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కాదు 50% ఇచ్చినా మళ్లీ ఈయన గెలిచాక అయ్యా అంటూ రెడ్డి దగ్గరకే పోవాలి. అసెంబ్లీ, పార్లమెంట్ మొత్తం అగ్రవర్ణాలు ఆక్రమించుకొని బీసీలకు గ్రామ పంచాయతీ లెవెల్లో 42% ఇస్తే ఏంది 50% ఇస్తే ఏంది? 50% పైన ఉన్న బీసీలు గ్రామ పంచాయతీల్లో ఉండాలి, 10% కూడా లేని అగ్రవర్ణాలు అసెంబ్లీ, పార్లమెంట్లో ఉండాలి. బీసీలు ఎప్పుడైతే రెడ్లకు, దొరలకు జై కొట్టడం, జోకడం ఆపి ఆలోచించడం మొదలు పెడతారో అప్పుడే బీసీలు సామాజికంగా, రాజకీయంగా ముందుంటారు. మా రెడ్డి దొర ఇంతా, మా రెడ్డి సాబ్ అంతా అని ఆకాశానికి ఎత్తడం ఆపి అసలు మా జనాభా ఎంత, మాకు రావలసిన వాటా ఎంత అని ఆలోచించి అడగడం మొదలు పెట్టండి. ఇప్పుడూ బీసీలకు ఇచ్చే 42% వాటాకు కూడా రెడ్డి, దొరనే అడ్డుపడుతున్నాడు అని బీసీ సమాజం తెల్సుకోవాలి. జోకుడుతనం బంజేసుకోండి, ఆలోచించే తత్వం, ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోండి. జోకుడు రాజకీయాలు ఎప్పుడూ నిన్ను ఒకడి కింద బానిసగానే ఉంచుతాయి. 50% ఉన్న మనల్ని 10% లేని వాళ్లు తరాలుగా మనల్ని పాలించడం ఏంది? మనకు రాజ్యం కావాలి మనకు మన వాటా కావాలి అని చదువుకున్న వాడిగా ఎప్పుడైతే ఆలో చిస్తావో అప్పుడే అసలైన ఉద్యమం. మనకు కావాల్సింది చట్టసభలో మన వాటా. అసెంబ్లీ, పార్లమెంట్‌లో మా వాటా ఎంత? అని ప్రశ్నించిన నాడు అసలైన బీసీ ఉద్యమం మొదలవుతుంది. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ స్థితుల్లో గత 77 ఏండ్లుగా ఆశించిన మార్పు జరగలేదు. ఇప్పుడు తాజాగా తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశం తెరమీదికి వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడం దాదాపు అసంభవం. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చెబుతోంది. 2019 ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 26.19 శాతం, బీసీలకు 23 శాతం రిజర్వేషన్లను అమలు పరిచారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని తీర్మానించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడానికి వీల్లేదని చట్టం కరాఖండిగా చెబుతూ ఉంటే ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని బీసీలను మభ్య పెడుతున్నారు. నిజానికి ఈ ఆర్డినెన్స్ జారీ చేయడానికి కూడా రాజ్యాంగం ఒప్పుకోదు. ఎందుకంటే ఏదైనా అంశం రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నట్లయితే అదే అంశంపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయడానికి వీల్లేదని చట్టం చెబుతున్నది. ఇప్పటి వరకు ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రంలోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావడం లేదు. ఇటీవల ఝార?ండ్ రాష్ట్రం పెంచడానికి ప్రయత్నిస్తే కూడా దానికి అనుమతి లభించలేదు.





# 15 లక్షల పరిహారం కేవలం కంటితుడుపు చర్యే...

**రాయవరం అగ్ని ప్రమాదంలో ప్రభుత్వం అరకొరా సాయం...**
**కోటి రూపాయల పరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి..**
**కుటుంబ పెద్దలను కోల్పోయిన వారిని మానవతా దృష్టితో ఆదుకోవాలి....**
**అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ డిమాండ్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం గ్రామంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలైన ఘటనలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అన్నారు. ఇంటి పెద్దలను కోల్పోయి, అనాథలుగా మారిన కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన 15 లక్షలు కేవలం అరకొర సాయం మాత్రమేనని ఆమె అన్నారు. ఒక్కొక్కరికి కోటి రూపాయల పరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అనురాధ డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా, ప్రభుత్వం బాణాసంచా తయారీ కేంద్రాల్లో, సంబంధిత గోదాముల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని చింతా అనురాధ పేర్కొన్నారు.

**పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంకు**

# సేవల పట్ల ప్రభుత్వ గుర్తింపుగా '101' గన్‌మెన్ల భద్రత కేటాయింపు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యంకి రాష్ట్ర ప్రభుత్వం '1o1' గన్‌మెన్ల భద్రతను కేటాయించింది. భద్రతా అవసరాలను పరిగణలోకి తీసుకుని, రాష్ట్ర హోం శాఖ తక్షణమే ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇంటిలిజెన్స్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఇద్దరు పిఎస్ఓలను కేటాయిస్తూ ఈ నెల 18 న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇద్దరు పిఎస్ఓ లు జి.బాలకృష్ణ, జె.వెంకట రమణలను సుబ్రహ్మణ్యం గారికి నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని సుబ్రహ్మణ్యం సేవల పట్ల ప్రభుత్వ గుర్తింపుగా అభివర్ణిస్తున్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు, లోకేష్ ఆశీస్సులతో అత్యున్నత పదవి పొందాలని టీడీపీ కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారు.

# అమలాపురం కలెక్టరేట్ వద్ద వైద్య పోరాట ధర్నా

**బహుజన సమాజ్ పార్టీ ఆద్వర్యంలో వైద్య పోరాట ధర్నా**






**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే అధ్యక్షతన అమలాపురం కలెక్టర్ ఆఫీస్ దగ్గర వైద్య పోరాట ధర్నా నిర్వహించారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కి రిప్రజెంటేషన్ ఇచ్చారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గెడ్డం సంపద రావు కొల్లాబత్తుల సత్యం మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్ 50 శాతం వైద్య సీట్లను ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మొత్తం 100 శాతం ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను డాక్టర్లు కానీఇవ్వకుండా చేయడమేనని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిరుద్యోగులను విద్యార్థులను ప్రజలను అందర్నీ మోసం చేస్తూనే ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని సమాజక వర్గాలకు అన్ని విషయాలలో మేలు జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం అంబేద్కర్ జిల్లా ఇన్చార్జి కుసుమ వెంకటేశ్వరరావు వాకపల్లి భీమారావు ఉపాధ్యక్షులు జిత్తుక సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి అయినపర్తి ప్రియదర్శిని ఊడిమూడి ఎంపీటీసీ కార్యదర్శి కోణాల ప్రకాష్ కోశాధికారి కాండ్రేగుల గంగరాజు అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు అధ్యక్షులు పెయ్యాల ప్రతాప్ గన్నవరం అధ్యక్షులు తాడి రాంబాబు రాజోలు అధ్యక్షులు నల్లి ప్రసాదరావు ముమ్మిడివరం అధ్యక్షులు బడుగు భీమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సదా సమాజ సేవలో ఉంటాం అనే భావన విద్యార్థులలో కలగించాలి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో స్కౌట్ అండ్ గైడ్ కార్యక్రమం దోహదపడాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం స్కౌట్ మాస్టర్స్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడిన బాలభట ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులపై ఉందన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ ఉధ్యమంలో చేరిన విద్యార్థులకు సేవా పద్దతులను అనుసరించేలా శిక్షణ ఇవ్వాలని, సదా సమాజ సేవలో ఉంటాం అనే నినాదాన్ని ఇవ్వాలని వివరించారు. ఈ నెల 29వ తేది వరకు ఇచ్చే శిక్షణను స్కౌట్ మాస్టర్స్ సద్వినియోగం చేసుకుని, పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులతో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లను బలోపేతం చేయాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన 83 మంది స్కౌట్ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వి.కుమార్, పి.శ్రీనివాసరాజు, పాఠశాల హెచ్ఎం జానకీదేవిలు మాట్లాడుతూ విద్యార్థుల్లో సహనం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదల వంటి లక్షణాలు స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా అలవడతాయన్నారు. సమావేశంలో లీడర్ ఆఫ్ ట్రైనీస్ శివనాగిరెడ్డి, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల భారత్ స్కౌట్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్స్ జిల్లా సెక్రటరీలు రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం బేసిక్, అడ్వాన్స్ ట్రైనింగ్ క్యాంప్‌లో ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు.

**పాడి పశువుల పెంపకందారులకు**

# నాణ్యమైన సేవలందించండి : కలెక్టర్ మహేష్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ కార్య కలాపాలలో ఒక ముఖ్య భాగమైన, గ్రామ సచివాల య పశుసంవర్ధక సహాయ కులు పాడి పశువుల పెంపకంపై శిక్షణల ద్వారా క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకొని నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న పశు సంవర్ధక సచివాలయ సహాయకుల(ఏ హెచ్ ఏ) శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ శిక్షణలో మూలంగా సచివాలయ సహాయకులు నైపుణ్యాన్ని అలవర్చుకొని జిల్లాలో పాడి పరిశ్రమ అభి వృద్ధిలో తలమానికం, కీల కంగా వ్యవహరించాలన్నా రు. ఈ శిక్షణలు సిబ్బంది నైపుణ్యాభివృద్ధికి అన్ని విధాల ఉపకరిస్తాయ న్నారు పశువుల పెంపకం దారులకు నాణ్యమైన సేవలను అందించడానికి సచివాలయ పశు సహాయ కులు నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణలు నిర్వహించడం జరుగుతోందన్నారు గ్రామ స్థాయిలో పశు ఆరోగ్య సంరక్షణ, రోగ నియంత్రణ, పాడి పశుసంవర్ధక ఉత్పత్తి విస్తరణలో ఉద్యోగుల పాత్ర ను బలపరుస్తుందన్నారు. పశు సంవర్ధక సహాయ కులు రైతులకు మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సాంకేతిక, పరి జ్ఞానం అందించేందుకు కూడా శిక్షణ దోహదపడు తుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణ ద్వారా పశు ఆరోగ్య పరీక్షలు, సాధారణ వ్యాధుల నిర్ధారణ,టీకాలువేయడ%శీ%, కృత్రిమ గర్భాధారణ సాంకే తికత, పశు మేత ఉత్పత్తి, పాడి పశువుల ఆహార నిర్వహణ, పాలు స్వచ్ఛత నాణ్యత నిర్వహణ నేష నల్ లైవ్‌స్టాక్ మిషన్, పశు ఆరోగ్య బీమా, ఇతర కార్యక్రమాలు అమలు గూర్చి సంపూర్ణమైన అవగాహన కల్పించుకో వాలన్నారు .శిక్షణ అనం తరం పశుసంవర్ధక సహాయకులు గ్రామ సచివాలయ స్థాయిలో పశు రోగ నివారణ, మేత పంటల ప్రోత్సాహం, మరియు పశు సంక్షేమ పథకాల అమలు లో మరింత సమర్థవంతం గా సేవలు అందించేందుకు సర్వసన్నద్ధం కావాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో వ్యక్తిత్వ వికాసం సాంకేతిక పరిజ్ఞానం పెంపుదల, కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల పట్ల దిశానిర్దేశం చేశారన్నారు. జీర్ణ మరియు జీవక్రియ రుగ్మతలు, విష ప్రయోగం, ప్రథమ చికిత్స మొదలైన వాటిపై సమగ్ర అవగాహన కల్పించార న్నారు. వ్యాధులు, టీకాలు, నులిపురుగుల నివారణ చికిత్స జంతు వుల పోషణ, దాణా, మేత, టోటల్ మిక్సర్ రేషన్, (టిఎమ్ఆర్) బ్యాలెన్స్ అంశాలపై అవగాహన పెంచారన్నారు. పశువుల పెంపకం ఏ హెచ్ ఏ ల పాత్రలు బాధ్యతలు, రైతు సేవ కేంద్రాలలో రికార్డు నిర్వహణ, అంశాలలో సమగ్రంగా తర్ఫీదును ఈ శిక్షణ కార్యక్రమాలలో పొందాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకట్రావు, పశుసం వర్ధక శాఖ అధికారులు కర్నేడు మూర్తి సిబ్బంది వినోద్ తదితరులు పాల్గొ న్నారు.

**రోడ్లపై నీరు చేరడంతో**

# ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీ విద్యార్థులు

**కొత్తపేటలో కుండపోత వర్షం**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నీట మునిగిన సీసీ రోడ్లు రోడ్లపై నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని విద్యార్థులు కొత్తపేటలో సరైన డ్రైనేజీ సదుపాయం లేకుండా సి సి రోడ్లు వేయడంతో వర్షపు నీరు తక్కువ ఎత్తులో ఉన్న రోడ్లపై చేరడంతో అవస్థలు పడుతున్న విద్యార్థిని విద్యార్థులు చిన్నపిల్లల తల్లిదండ్రులు నీట మునిగిన విద్యార్థినీ విద్యార్థుల సైకిల్ స్టాండ్ స్థానిక ప్రియదర్శిని కాన్వెంట్ గర్ల్స్ హై స్కూల్ దగ్గర పరిస్థితి ఇది. గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ అయితే చెరువును తలపిస్తుంది రోడ్డు హైట్ ఉండడంతో పిల్లలు కిందికి దిగేందుకు వీలుగా ర్యాంపు వేశారు ఆ రాంప్ నుండి హైట్ లో ఉన్న రోడ్డుమీద వర్షం దిగి మొత్తం గ్రౌండ్ లోకి చేరుతుంది. విద్యార్థినిలు సైకిల్ తీసుకునేందుకు కూడా లేకుండా ఇబ్బందులు పడుతూ మోకాలి లోతు ఆ బురద నీటి మట్టిలో రోడ్డుపైకి వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇలా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేకుండా డ్రైనేజీ కట్టకుండా రోడ్లు వేయడంతో అక్కడ నివసిస్తున్న స్థానికులు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజ్ నిర్మాణం చేపడితే బాగుంటుందని స్థానికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**నేడు, రేపు కె.గంగవరంలో**

# మెగా ఉచిత వైద్య శిబిరం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచం ద్రపురం నియోజకవర్గం కె. గంగవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం గంగవరంలో ఈనెల 24,25 తేదీల్లో రెండు రోజులు పాటు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం తెలిపింది. కె.గంగవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరం పైప్ లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ త్రి హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు ఆధ్వర్యంలో జరగనుంది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారు. బిపి, షుగర్,మెడ,తల వైద్య పరీక్షలు,స్త్రీ వ్యాధుల నిపుణులు,గర్భాశయ క్యాన్సర్,రొమ్ము ఆరోగ్యం, బిఎసి శిక్షణ,పురుషులకు ప్రొస్టేట్ ఇతర ఆరోగ్య పరీక్షలు,కంటి పరీక్షలు, ఉచిత కళ్ళజోళ్ళు,దంత పరీక్షలు,గమ్ వ్యాధుల అవగాహన, ఫిజియోథెరపీ నొప్పులు తదితర సేవలు అందిస్తారు. అలాగే ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు సి బిసి,ఆర్ బి సి,బ్లడ్ గ్రూప్, ఈసీజీ,డిజిటల్ ఎక్సరే, కళ్ళజోడులు పంపిణీ, మందులు ఉచితంగా అందిస్తారు. అలాగే బీపీ, షుగర్,ఊబకాయం, క్యాన్సర్, మహిళ, బాలల ఆరోగ్యం తదితర వ్యాధులుపై అవగాహన కల్పిస్తారు. పూర్తిస్థాయి వైద్య పరికరాలు, మొబైల్ హాస్పిటల్ వాహనంతో సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కె.గంగవరం, సత్యవాడ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సుభాష్ కార్యాలయం పేర్కొంది.

**మెడికల్ కాలేజీల ప్రైవేటికీరణ**

# చాలా దారుణమైన చర్య

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సామాన్య ప్రజల నుండి పూర్తి స్థాయిలో మద్దతు లభిస్తుంది : చింతా రామకృష్ణ**






**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఎంట్రుకోన, దేవగుప్తం గ్రామాలలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం రచ్చబండ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా రామకృష్ణ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో భాగంగా రచ్చబండ కార్యక్రమం జగన్మోహన రెడ్డి ప్రవేశపెట్టిన మహోత్తరమైన కార్యక్రమం అని అన్నారు. వైద్య విద్యలో పేద,బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచక మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చాలా దారుణమైన చర్య అని, కూటమి ప్రభుత్వం తమ బినామీలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేసి కట్టబెట్టేందుకు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు సామాన్య ప్రజల నుండి కూడా పూర్తి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామం నుండి 500 సంతకాలు సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ ను కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను జగన్మోహనరెడ్డి వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో చదువుకుని డాక్టర్‌లు అవ్వాలనే పేద విద్యార్థుల ఆశ, కలలను కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కుతుందని, ఈ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషారావు,కొనుకు బాపూజీ,జె సి ఎస్ అధ్యక్షులు తిక్క ప్రసాద్, నిమ్మకాయల శేఖర్,గ్రామ కమిటీ వాసర్ల శ్రీను, నాశ్రీను, వాసర్ల శివన్నరాయణ,యువజన విభాగం అధ్యక్షులు బల్ల శ్యామ్,కొడమంచిలి తాతాజీ, సాపేవెంకటేశ్వరరావు, సర్పంచ్ సాధనాల వెంకటరావు,సాధనల శ్రీను, పెనుమాల విక్రమ్,మల్లవరపు శ్రీను, ఎమ్ వెంకటేష్, పశ్చిమాల లీలా ప్రసాద్, మధుర శేఖర్, ఈతకోట సతీష్, పోతుమూడి శ్రీను, పోతుమూడి అభి,బొంతు నాగరాజు,గంటా శ్రీనివాసరావు,పచిమాల శ్రీను, వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమే..

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యా సంస్థలు, వసతి గృహాల వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం రౌతులపూడి మండలం ఏ.మల్లవరం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలోని క్రీడా మైదానం విద్యార్థుల ఆటలకు, వ్యాయామాలకు అనుకూలంగా లేకపోవ దంతో క్రీడా కార్యక్రమాలకు దూరం అవుతున్నారనే విషయాన్ని తెలుసుకొన్న సత్య ప్రభ ప్రతిస్పందించారు. క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.1,00,000ల తన సొంత సొమ్ములను విద్యా సంస్థ యాజమాన్యానికి విరాళంగా గురువారం ఉదయం 11.30 గంటలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడారు. ఈ నిధులతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసి, విద్యార్థులు ఆడుకునేందుకు, శిక్షణ పొందేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ఎమ్మెల్యే పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థలాన్ని అందంగా తీర్చిదిద్ది చిన్నారులు సంతోషంగా ఆడుకునేలా అన్ని సదుపాయాలనూ కల్పించాలని అధికారులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరం. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహద పడతాయి. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగానూ, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తాను అన్నారు. విద్యార్థులకు శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో ముఖ్యం గుర్తుచేశారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, క్రీడా పరికరాలు, సాంకేతిక సదుపాయాల పెంపు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె వివరించారు. ఎమ్మెల్యే సత్యప్రభ సహకారం మరువ లేనిదంటూ విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

### గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై బాల బాలికలకి

# అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం





**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు.గురువారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక,మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు పలు చట్టాలపై కూడా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి తమ తల్లిదండ్రులు మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి పర్యటన

## పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్సీ





**ప్రత్తిపాడు, విశ్వం వాయస్ న్యూస్ :** కార్పొరేట్, పెట్టుబడి దారులకు మేలు చెయ్యడమే లక్ష్యంగా ఉద్యోగ,కార్మికుల పని దినాలను 8 గంటల నుంచి 10 గంటలకు పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టడం దారుణమని ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు. ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలను గురువారం ఎమ్మెల్సీ గోపిమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఆయన సమావే శమై వారు ఎదుర్కొంటున్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీపీపీ విధానం పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం మెడికల్ కళాశాలలను అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను 80 శాతం పూర్తి చేసిందన్నారు.మిగిలిన 20 శాతం పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు.అప్‌గ్రేడ్ చేసిన పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు యూటీఎఫ్ నాయకులు దొడ్డిపట్ల రాజుబాబు, రాపర్తి రామలింగేశ్వరరావు, జీఎస్ ప్రసాద్ బాబు స్వామి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాజమహేంద్రవరం నుండి పోలవరం వరకు

# సుందరీకరణ అభివృద్ధికి తోర్పాటును అందించాలి

## సీఎంకు వినతిపత్రాన్ని అందించిన స్టేట్ బిజెపి సీనియర్ లీడర్ ఏపీఆర్ చౌదరి




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలో పలు ప్రాంతాలను సుందరీకరణంగా తయారు చేసేందుకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి మరియు ఎమ్మెల్సీ సోము వీర్రాజు నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని మేమంతా కలిసి అందజేయగా అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని స్టేట్ బిజెపి సీనియర్ లీడర్ ఏపీఆర్ చౌదరి స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులకు ఏపీఆర్ చౌదరి తెలియజేస్తూ రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వరకు అలాగే పురుషోత్తపట్నం నుండి భద్రాచలం వరకు ఆ ప్రాంతాల సుందరీకరణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశకు సౌభాగ్యవరం అని త్వరలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ద్వారా టూరిజం పనులు రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కృషితో ఈ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. రాజమహేంద్రవరం నుండి పురుషోత్త పట్నం వరకు ఏటిగట్టు ప్రాంతాన్ని ఆధ్యాత్మిక చారిత్రగా దేవాలయాల నిర్మాణాలతో ఏర్పాటు చేయాలని కోరామన్నారు. రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వరకు గోదావరి గట్టుని రివర్ బండ్ రోడ్‌గా నిర్మించి సుందరీకరించాలని తెలియజేశామని అన్నారు. సీతానగరం మండలంలో ములకల్లంక గ్రామాన్ని ద్వీప గ్రామంగా అభివృద్ధి చేయాలని సీతానగరం మండలంలో ఉన్న ఘాట్లను అభివృద్ధి చేస్తూ రఘుదేవపురం గ్రామంలో గల చారిత్రక స్థలాలను అభివృద్ధి చేయాలని అలాగే మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని అలాగే నదీ గర్భంలో వున్న స్వయంభు పట్టిసీమ ఆలయాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కారిడార్‌గా అభివృద్ధి చేయాలని పోలవరం ప్రాజెక్ట్ ముంగిటవున్న మహానంది ఆలయాన్ని ద్వీప దేవాలయంగా అభివృద్ధి చేయాలని చారిత్రకమైన రామవరపు ఆవని పర్యాటక సరస్సుగా అభివృద్ధి చేయాలని అలాగే నేలకోట,గండి కోట ప్రాంతాలను పర్యాటక గిరిజన ప్రాంతాలుగా అభివృద్ధి పరిచి గిరిజన సాంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించాలని కోరడం జరిగిందని గండిపోశమ్మ ఆలయాన్ని యధాస్థలంలోనే ఏర్పాటు చేసి రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. పాపికొండల బోట్ యాత్రని టన్నల్ ఛానల్ ద్వారా కొనసాగించాలని రిసాట్స్ ను ఏర్పాటు చేయాలని తెలిపామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నుండి పవర్ ప్రాజెక్ట్ పర్యాటక ప్రాంతం మీదుగా నేషనల్ హైవే ఎయిర్ పోర్ట్ కి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరడం జరిగిందని ఏపీఆర్ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, మండల సీనియర్ మహిళా నాయకురాలు పాలడుగుల శ్రీవిద్య,మండల ఓబీసీ అధ్యక్షుడు దాసరి సుబ్బారావు, మండల మాజీ అధ్యక్షుడు గూడపాటి జయరాం, మండల జనరల్ సెక్రటరీ నాళం లక్ష్మణ్, మండల జనరల్ సెక్రటరీ గేదెల శ్రీనివాస్, కరోతు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కాటుకి బలైన మైనర్ బాలిక



**తుని, విశ్వం వాయస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తునిలో వెలుగులోకి వచ్చిన వృద్ధ కీచకుడి రాసలీల బాగోతం. మైనర్ బాలికపై అత్యాచార యత్నంకి పాల్పడిన టిడిపి నేత తాటిక నారాయణ రావు. తుని రూరల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలిక. మంగళవారం బాలికను హాస్టల్ నుండి తీసుకువెళ్లి హంసవరం సపోటా తోటల్లో అత్యాచార యత్నానికి పాల్పడిన వృద్ధుడు. కాగా విద్యార్థినిపై రాసలీలలకు పాల్పడిన టిడిపి నేత తాటిక నారాయణరావును కఠినంగా శిక్షించాలని తుని పట్టణ సీనియర్ టీడీపీ నేత మాజీ చైర్మెన్ ఇనుగంటి సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలోఎలాంటి రాజకీయ జోక్యం ఉండబోదని స్పష్టం చేసిన ఇనుగంటి చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఇలాంటి దుర్మాగ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వృద్ధుడైన నిందితుడిని ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇనుగంటి పోలీసు అధికారులను కోరారు. నిందితుడిని శిక్షించి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేకూరుస్తామని ఇనుగంటి హామీ ఇచ్చారు.

# జానం పోసియ్య కుటుంబాన్ని పరామర్శించిన పెందుర్తి అభిరామ్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం గ్రామ సీనియర్ తెదేపా నాయకులు జానం పోసియ అల్లుడు పైకి ప్రమాదంలో మరణించిన కారణంగా,మునుపల్లి గ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ వారి వెంట సీతానగరం మండలం తెలుగుదేశం నాయకులు నీరుకొండ వెంకటేశ్వరరావు,పొడవటి వెంకటరామారావు పరామర్శించారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలి : బత్తిన



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని సచివాలయ సిబ్బంది పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని కోరుకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని జంబుపట్నం, నరసాపురం, కనుపూరు సచివాలయ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా? ప్రజా సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారు, ప్రజలు సచివాలయ సిబ్బంది పనితీరుపై ఏ విధంగా స్పందిస్తున్నారు అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలన్నారు. త్వరలో మిగిలిన సచివాలయాలను సందర్శిస్తానని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

### ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు

# యథావిధిగా కొనసాగుతున్నాయి

## జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రియాంక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తల నేపథ్యంలో డాక్టర్ ఎన్.టి.ఆర్.వైద్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలందించే క్రమంలో జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని జిల్లా కోఆర్డినేటర్ పి.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య సిబ్బంది అసోసియేషన్ పిలుపు మేరకు వైద్య సేవల నిలుపుదల సమ్మె కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.250 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా అధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అలాగే రాజమహేంద్రవరంలోని జి.ఎస్.ఎల్. మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మరియు జి.ఎస్.ఎల్. కాన్సర్ హాస్పిటల్ లలో డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం కింద ఉచిత వైద్య సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. సమ్మె ప్రభావం కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల ద్వారా రోగులను డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం వైద్యమిత్రాలు మరియు టీమ్ లీడర్లను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని సూచించారు. ఉచిత వైద్య సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సహాయం అవసరమైతే క్రింది నంబర్లను సంప్రదించాలని జిల్లా అధికారులు తెలిపారు. ఉచిత వైద్య సేవల సహాయానికి దిగువ అధికారుల ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు జిల్లా సమన్వయ అధికారి: 9281068129, కార్యాలయ నంబర్: 9281068159.

# వసతి గృహాలలో ఉండే విద్యార్థినులకు రక్షణ కల్పించాలి..

### బాలికపై జరిగిన ఘటన హృదయాన్ని కలచివేసింది
### దోషులను కఠినంగా శిక్షించాలి - మాలమహానాడు నాయకుడు ఉల్లం రవి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల గత కొన్ని రోజుల క్రితం రాజమహేంద్రవరం నగరం లో గణేష్ చౌక్ వసతి గృహాల్లో విద్యార్థిని పై ఇద్దరు యువకుల చేసిన అత్యాచారం ఘటన హృదయాన్ని కలచివేసింది అని మాలమహానాడు నాయకుడు ఉల్లంరవి ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.రవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మహిళలకు,విద్యార్థినీలకు రక్షణ కరువైంది,జరిగిన సంఘటన చాలా దారుణం, బాలికపై ఘటనకు కారణమైన వారిని అరెస్టు చేయడం జరిగింది గాని వీరికి బెయిల్ కూడా రాకుండా న్యాయస్థానాలు కటినమైన చట్టాలు వీరిపై నమోదు చెయ్యాలి,వసతి గృహాల్లో విద్యార్థిని కలవడానికి వచ్చే తల్లి దండ్రుల అనుమతి మాత్రం పరిగణనలోకి తీసుకుని వారి ఫొటోలు రిజిస్టర్లలో పరిశీలించిన తరవాత వారిని హాస్టల్లోకి అనుమతి పొందేలాగ జిల్లా కలెక్టర్ వారు చర్యలు చేపట్టాలని, రాబోయే రోజుల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి ఆయన అన్నారు.



# కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయి

**జోగి రమేష్ అడ్డంగా బుక్కయినా ఇంకా కూటమిపై అడ్డగోలు ఆరోపణలు - గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ**

**రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్న మంత్రి లోకేష్‌కు అభినందనలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ అని, అది వారి వారసత్వ సంపద అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం అంశంలో వైసీపీ నేత,మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా బుక్కయినా ఇంకా కూటమిపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో నాసిరకం మద్యం అమ్మకాలు జరపడం వల్ల తాగిన వారిలో ఎంతమంది లివర్ దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారో రికార్డులు చెబుతున్నాయని ఆయన అన్నారు. జగన్ జమానాలో ఆనాడు జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోయారని, అక్కడికి పరిశీలనకు వెళ్ళిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రానివ్వకుండా ఎంత ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై స్పెషల్ టాస్క్ ఫోర్సు వేయడంతో వైసీపీ వారి గుండెల్లో దడ మొదలైందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. వారు చేసిన తప్పులకు, పాపాలకు మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టినా ఇంకా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కల్తీ మద్యాన్ని ఉపేక్షించేదిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టారని, ఈ యాప్ వల్ల మద్యం విక్రయాల్లో పారదర్శకత ఉంటుందని ఆయన చెప్పారు. దీపావళి రోజున రాష్ట్రంలో అందరూ సంతోషంగా ఉంటే వైసీపీ నాయకులు ఈసురోమంటూ ఉన్నారని ఆయన విమర్శించారు. పండుగ రోజు కూడా రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అస్ట్రేలియాలో ఉండి పెట్టుబడులు పరిశ్రమలు కోసం కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొనియాడారు. ఎనిమిదేళ్ళ క్రితం అస్ట్రేలియాకు నిలిచి పోయిన ఎగుమతులు లోకేష్ చొరవతో మళ్ళీ మొదలయ్యాయని ఆయన చెప్పారు. ఇప్పటికే గూగుల్ కాగ్నిజెంట్ తదితర సంస్థలు తెచ్చారని కూటమి అజెండాను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సహకారంతో ఇది సాధ్యమవుతోందని ఆయన చెప్పారు. రాజమండ్రిలోని వైసీపీ నాయకులు లోకేష్ కృషిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని వైసీపీ పాలనలో కోడిగడ్ల మంత్రిగా పేరుగాంచిన గుడివాడ అమరనాథ్ అప్పుడు ఏదో ఊడబొడిచినట్లు వారు బిల్డప్ లు ఇస్తున్నారని, వారి రాజకీయ పరిణితి అలా ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ మొదలైందని, అధికార డీఎంకేను ప్రతిపక్ష అన్నా డింఎంకె అసెంబ్లీలో విమర్శించిదని ఆయన గుర్తు చేశారు. రాజమండ్రి సిటీలో కూడా మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో టీడీపీలో ఓ కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన పాలిక శ్రీను 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోగానే వైసీపీలో భరత్ పక్కన చేరి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ను తిట్టారని, వైసీపీ అధికారం కోల్పోగానే ఇప్పుడు టీడీపీలో చేరడానికి తమ ఇళ్ళ చుట్టూ తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే భరత్ పక్కన ఉండి పదవులు పొందిన పుణ్యదంపతులు కూడా ఇప్పుడు కూటమి పార్టీల్లో చేరడానికి తిరుగుతున్నారని బాలమురళీకృష్ణ,విజయ రాజ్యలక్ష్మి దంపతులను ఉద్దేశించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్న సమయంలో నారా భువనేశ్వరి పూజలు చేయడానికి ఒక దేవాలయానికి వెళితే దర్శనం చేయడానికి ఇబ్బంది పెట్టిన ఆ పుణ్యదంపతులు ఇప్పుడు కూటమి నేతల కాళ్ళు చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వైసీపీ వారు తమ కూటమి పార్టీల్లో చేరడానికి పొర్లుదండాలు పెడుతున్న రాజకీయ సన్నాసులని, అనపర్తి వరకు కారులో కూటమి సీనియర్ నేత కాళ్ళు పిసుకుతూ వెళ్ళాడని, అయినా తాము వారిని స్వాగతించాలికదా అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్టీ కష్ట కాలంలో, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తమ పార్టీ జెండా మోసిన వారిని తాము గౌరవించుకుంటా ము కాని వైసీపీ వారిని కాదని ఆయన అన్నారు. వైసీపీ వారు తమ చుట్టూ తిరుగుతున్నా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే పరిస్తితిలో భరత్ లేదని, బహుశా అతను కూడా కూటమి పార్టీల్లో చేరడానికి చూస్తున్నాడా అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఒకే మాటమీద ఉన్నామని ఆయన చెప్పారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలను తలిదండ్రులతోనే పంపించాలని,బయటకు వెళ్ళినప్పుడు ఆ వివరాలు రిజిస్టర్ సక్రమంగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఆకతాయిలు హాస్టళ్ళ వద్ద తిరిగితే సమీప పోలీసు స్టేషన్‌లో తెలియచేయాలని సూచించారు. ఆడపిల్లల జోలికి వస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చర్యలు చాలా కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, వై.శ్రీను, అడబాల రామకృష్ణారావు, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలకు కారణం వైసీపీ కాదా..

**అనపర్తిలో ఇన్నాళ్లకు జన్మభూమి హాల్ట్ సాధించాం - రామచంద్రపురం, మండపేట వాసులకూ ప్రయోజనం**

**ఎంపీ పురందేశ్వరి కృషికి ధన్యవాదాలు - రాయవరం ఘటనలో బాధితులకు పరిహారం మంజూరు**

**మంత్రి సుభాష్ సమక్షంలో పరిహారం అందజేస్తాం - కరోనా సమయంలో బయటపడ్డ సత్తి సూర్యనారాయణ రెడ్డి నైజం**

**ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న చిరకాల వాంఛ నెరవేరిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. ఎంపీ పురందేశ్వరి కృషితో ఈ విజయాన్ని సాధించామని ఆయన చెప్పారు. ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ కు అలాగే ఈ ఫైలు కదలడానికి ఎప్పటికపుడు సహకరించిన తమ పార్టీకి చెందిన రైల్వే ఎంప్లాయిస్ నాయకుడు ఉన్నికృష్ణన్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. క్వారీ ఏరియాలోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడారు. 1996-97లో తన తండ్రి మూలారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా గోదావరి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో హాల్ట్ కోసం చేసిన ప్రయత్నం నెరవేరిందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనపుడు రత్నాచల్, జన్మభూమి ఎక్స్ ప్రెస్ లు హాల్ట్ కోసం చేసిన ప్రయత్నంలో రత్నాచల్ సాధించామని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆతరువాత వైసిపి హయాంలో జన్మభూమి సాధించేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు తప్ప సాధించిందేమీ లేదని ఆయన అన్నారు. 2024ఎన్నికల సందర్భంగా ఎంపీ పురందేశ్వరి, తాను ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చామని, ఎంపీ కృషితో ఈ 15నెలల్లో సాధించగలిగామని ఆయన వివరించారు. హాల్ట్ ఎప్పటి నుంచి అనేది త్వరలోనే ప్రకటించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు. జన్మభూమి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో ఆగడం వలన అనపర్తి, పరిసర ప్రాంత వాసులకే కాకుండా రామచంద్ర పురం, మండపేట నియోజక వర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఫైనాన్స్ వ్యాపారం చేసేవాళ్ళు నిత్యం విజయవాడ, విశాఖపట్నం ప్రయాణాలు సాగిస్తుంటారని వారందరికీ జన్మభూమి హాల్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. అనపర్తి రైల్వే స్టేషన్ అమృత పథకంలో రూ 39కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని, బిక్కవోలు స్టేషన్ కి అమృత ఫేజ్ 2లో ఆమోదం లభించిందని ఆయన చెప్పారు. అనపర్తి, కేశవరం ఫై ఓవర్లు కూడా పూర్తి అవుతాయని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు. ఈవిధంగా తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ఎంపీ పురందేశ్వరి సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక రాయవరంలో బాణసంచా పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ 15లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి చెప్పారు. ఈ ఘటన ప్రమాదవ శాత్తూ జరిగిందే తప్ప మానవ తప్పిదం వలన కాదని ప్రభుత్వం నియమించిన కమిటీలు విచారణ అనంతరం నివేదిక ఇవ్వడంతో కార్మిక శాఖ నుంచి పరిహారం మంజూరు చేశారని ఆయన వివరించారు. కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో శుక్రవారం పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సాంకేతికంగా కోనసీమ జిల్లా అయినప్పటికీ ప్రమాదంలో చనిపోయినవాళ్లు అనపర్తి నియోజకవర్గ పరిధిలో వాళ్ళని ఆయన తెలిపారు. పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకు పోవడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలు కాదా అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి అన్నారు. సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిసి మాట్లాడతారో, తెలియక మాట్లాడతారో అర్ధం కాదన్నారు. కరోనా సమయంలో వాళ్ళ కూడా తిరిగే విలేకరికి కరోనా సోకితే, రూ 5లక్షలు కడితేనే ఆసుపత్రిలో ప్రవేశం అని చెప్పిన విషయం సూర్యనారాయణ రెడ్డి మరిచి పోయారా అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ బకాయిలే కాదు, రైతుల బకాయిలు, కాంట్రాక్టర్ల బకాయిలకు వైసీపీ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, స్టేట్ సెక్రటరీ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రసన్న, స్టేట్ సెక్రటరీ బొమ్ముల దత్తు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధా, అడబాల రామకృష్ణ, నర్సిపల్లి హారిక, మద్దిపాటి రజిని, వీర వీరాంజనేయులు, కురగంటి సతీష్, పాతూరి రవి, శెట్టిపల్లి శివ, నాగరాజు, ఏఎంసి చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, అనపర్తి మండలం టిడిపి అధ్యక్షులు దత్తు శ్రీను, అనపర్తి మండలం జనసేన అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ డి.వి.ఆర్, బిక్కవోలు మండలం బిజెపి అధ్యక్షులు దుర్గారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణంరాజు, నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్త కుటుంబానికి అండగా అభిరామ్

**రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేత**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బాజింకి భద్రరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం రాజానగరం టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ తరపున అండగా ఉంటామని 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వంగలపూడి సర్పంచ్ కొంచ అన్నపూర్ణ చంద్రభాస్కరరావు దంపతులను వారి ఇంటికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి గ్రామానికి చెందిన సీనియర్ మండల టిడిపి నాయకులు గద్దె సురేష్, నీరుకొండ వెంకటేశ్వరరావు, సిరికి గౌరీ శంకర్, వాకలపూడి రామకృష్ణ, బిజెపి నాయకులు నీరుకొండ శ్రీనివాస్ చౌదరి, దుద్దిపూడి సత్యనారాయణ, సూరెడ్డి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా టిడిపి నాయకులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని అరుంధతి పేటలో ఇందుగు మిల్లి సతీష్ యువత ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న గాలింకి శీను, మద్దిపాటి చంటియ్య, పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి టి.డి.పి నాయకులు తమ భ్రాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గద్దె వెంకటకృష్ణ చౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్యలు లేకుండా పరిష్కార దిశగా తాను కృషి చేయడమే నా ప్రథమ కర్తవ్యమని అని తెలిపారు. మృతి చెందిన పలువురి కుటుంబాలకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మద్దిపాటి సుజీరాజు, నీరుకొండ శివ, గద్దె శ్రీనివాస్, ఈదుగుపల్లి పృధ్వి, తదితరులు పాల్గొన్నారు,

## 25న వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా : కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** "వికాస"ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000/- నుండి రూ.30,000/- వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల నియమావళి ప్రకారం అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరుకావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు సూచించారు. మరిన్ని వివరాల కోసం 7660823903 లేదా www.vikasajobs.com వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# తెలుగు భాషా పరిరక్షణ అంకిత భావంతో కృషి..

**తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య ఎం.ఆర్ నాయుడు బాధ్యతలు స్వీకరణ**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు భాషా పరిరక్షణకు అంకితభావంతో కృషి.. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకిత మవుతున్నానని ఉప కులపతి డి.మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా ఆచార్య డి.మునిరత్నం నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆచార్య డి.మునిరత్నం నాయుడు మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్టమని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ గారి మానస పుత్రిక అని, ఆయన కలలలోని తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని గుర్తుచేశారు. తమిళనాడులో తమిళ విశ్వవిద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట మహిళా విశ్వవిద్యాలయం, అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమానాభివృద్ధి దృష్ట్యా రాజమహేంద్రవరం, శ్రీశైలం, వరంగల్, హైదరాబాద్‌లలో విభిన్న పీఠాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మొదటి ఉపకులపతి ఆచార్య దోణప్ప గారి శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయని, అందులో భాషా పీఠం, చరిత్ర-సంస్కృతి పీఠం ముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని, రాజమహేంద్రవరం కేంద్రంలో తెలుగు ఎం.ఏ., శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎం.ఏ., పీహెచ్‌డీ, అలాగే కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన అడ్డంకులు అధిగమించి మిగిలిన కోర్సులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు. మానవ వనరుల నియామకా లలో భాగంగా రిజిస్ట్రార్, ఇతర ప్రధాన విభాగాల అధికారులను, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని, 2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషా అభివృద్ధి కోసం పనిచేస్తున్న 400కిపైగా సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకుని, తెలుగు భాషను ప్రోత్సహించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా నవోదయ పాఠశాలలు, సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడవ భాషగా తెలుగు బోధన ప్రవేశపెట్టడం జరుగుతోందని వెల్లడించారు.

**మాతృభాషలో విద్యా బోధనే ఎన్టీఆర్ ఆశయం : గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దృఢమైన సంకల్పమే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమైనప్పటికీ, విద్యా బోధన మాత్రం మాతృభాషలో జరగాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. రాష్ట్ర విభజన వలన కొంతకాలం ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా, ప్రస్తుతం వాటిని అధిగమించి తెలుగు విశ్వవిద్యాలయం పునర్వైభవం దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రారంభానికి ముందే బీటీ రోడ్డు పనులు చేయాలని భావించామని చెప్పారు. త్వరలో లైబ్రరీ అభివృద్ధి, ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారి అనుసంధానం, భవన మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులకు చర్యలు చేపడతామని వివరించారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, అవసరమైన గ్రాంట్ విడుదల చేయనున్నారని తెలిపారు. ఆ సందర్శనకు ముందు చేపట్టవలసిన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విశ్వవిద్యాలయాధికారులను కోరారు. యూనివర్శిటీ అభివృద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు. భూములను సర్వే చేయించి, హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మాణం, విజ్ఞాన కేంద్రంగా ప్రాంగణాన్ని మలచడం, ఆక్రమణల తొలగింపు, సిబ్బంది-విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన పరిధిలోనే అదనంగా రూ.50 లక్షల నిధులు సమీకరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజనలో తెలుగు విశ్వవిద్యాలయం నష్టపోయిన సంస్థల్లో ఒకటని గుర్తు చేశారు. ఇంగ్లీష్ భాష అనుసంధాన భాషగా ఉపయోగపడవచ్చునిగాని, ప్రధాన బోధనా భాష మాత్రం తెలుగు కావాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలు మాతృభాషలోనే బోధన వ్యవస్థలు అమలు చేస్తున్నాయని ఉదాహరణగా పేర్కొన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సంకల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ఎన్టీఆర్ ప్రారంభించిన ఉద్యమమే ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు మూలమని గుర్తు చేశారు. ఈ సందర్భంలో పీఠాధిపతి శ్రీశైలం ప్రాంగణం డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఓ.ఎస్.డి. డాక్టర్ వి.నిరీక్షణ బాబు, తెలుగు విశ్వ విద్యాలయం ప్రముఖ కవి డాక్టర్.బిక్కి కృష్ణ,ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ కూచిపూడి, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ,తెలుగు విశ్వవిద్యాలయం మురళి రత్నాల, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను

# మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు





కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు. దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయా అంశాల పట్ల సానుకూలంగా స్పందించారు.

# తరగతి గది విద్యా, విజ్ఞానానికి గని లా మారాలి : జిల్లా విద్యాశాఖాధికారి బాషా



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** తరగతి గది విజ్ఞానాభ్యాసానికి మూలంగా ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమం రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్స్ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో డీఈవో సలీం బాషా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో బాషా మాట్లాడుతూ టీచ్ టూల్ ద్వారా బోధనా పద్దతులను అధ్యయనం చేయవచ్చునన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా పద్దతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. టీచింగ్ సామర్థ్యాలు ఎలా ఉన్నాయి? టీచర్‌కు, విద్యార్థికి మధ్య సంబంధాన్ని తెలుసుకునేందుకు టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 451 మంది టీచ్ టూల్ అబ్జర్వర్స్‌కు త్వరలో మండల స్థాయిలో శిక్షణ పొందిన 44 మంది మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో కోనసీమ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 445 మంది అబ్జర్వర్స్ 6,481 అబ్జర్వేషన్స్ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ జిల్లా కోఆర్డినేటర్ వివేక్, ఎస్ఆర్‌పీలు బి.శివగణేష్, అప్పారి శశికుమార్, ఎన్.సుధాకర్‌బాబులు టీచ్ టూల్ అబ్జర్వేషన్స్‌పై మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణనిచ్చారు.

**'పది' పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి**

పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా సెల్ఫ్ అసెస్మెంట్-1, 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన వెంట రామచంద్రపురం డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి, ఎంఈవోలు ఆర్ఎన్‌వీ కుమార్, పి.శ్రీనివాసరాజు ఉన్నారు.

# టిడ్కో పెండింగ్ రుణాలు వెంటనే మంజూరు చేయాలి

### బ్యాంకర్‌లతో కమీషనర్ టివి రంగారావు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట గొల్లపుంత టిడ్కో అపార్ట్మెంట్లో పెండింగ్‌లో వున్న బ్యాంకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని మండపేట మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు బ్యాంకర్లను కోరారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం పట్టణానికి చెందిన వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు. కమీషనర్ టివి రంగారావు మాట్లాడుతూ త్వరితగతిన బ్యాంకులో ఉన్న పెండింగ్ టిడ్కో రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నవారు, ఎక్కువ వయస్సు మొదలైన కారణాలతో లోన్లు రాని లబ్దిదారులకు వారి కుటుంబ సభ్యులలో అర్హత కలవారని గుర్తించి జాయింట్ హోల్డర్‌గా పరిగణలోనికి తీసుకుని వారికి రుణం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మెప్మా ద్వారా మహిళా సంఘాలకు స్ట్రీట్ వెండర్లలకు సంబంధించిన పి.ఎం.స్వనిది రుణాలు, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, కేంద్ర ప్రభుత్వం పథకాలు అర్హులైన వారికి అందించాలని కోరారు. ఇక నుండి ప్రతి గురువారం బ్యాంకర్ల సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. లబ్దిదారులచే త్వరితగతిన టిడ్కో గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ బ్యాంక్‌ల మేనేజర్‌లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మెప్మా సి.ఎం.ఎం సి.ఓ.లు., టిడ్కో సిబ్బంది, ఎ.ఇ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 25 మందికి రూ.12,79,254/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. చెక్కులను మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఆయా వార్డు, గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ మృతి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన అడపాల కోటమ్మ భర్త పేరు కొండయ్య (61) తన సొంత పని నిమిత్తం రాలి గ్రామం నుంచి రావులపాలెం వచ్చినట్లు పనిముంచుకుని తన స్వగ్రామం వెళ్లేందుకు బస్సు ఎక్కుటకు బస్ స్టాండ్ కు వెళుతుండగా ఈరోజు తణుకు వైపు నుండి రావులపాలెం బస్టాండ్ వద్దకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన ఎపి 39 సిఎం1079 బస్సును డ్రైవర్ జాగ్రత్తగా నిర్లక్ష్యంగా హారన్ కట్టకుండా తన బస్సును నడుపుచు బస్టాండ్ కు వెళుతున్నా అడబాల కోటమ్మను డీ కొన్నట్లు ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్రగాయాలు అవడంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి108 అంబులెన్స్ నందు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన రిపోర్టు రావులపాలెం స్టేషన్ ఎస్ఐ జి చంటి కేసు నమోదు చేసి ధర్మంతో చేయుచున్నారు అని తెలియజేశారు.

# ధాన్యం సేకరణలో టార్గెట్లు లేని కేంద్రాలు ఏర్పాటు చేయండి..

### రైతుకు ప్రతి గింజ విలువైనదే...
### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు..



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఈ సీజన్లో పండిన ధాన్యం సేకరణకు ఎలాంటి టార్గెట్లు విధించకుండా రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. విజయవాడ లోని రాష్ట్ర పౌర సరఫరా శాఖ కార్యాలయం లో గురువారం పౌర సరఫరా సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావును ఆయన కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. మండపేటలోనీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఖరీఫ్ 2025లో పండిన వరి పంటకు ఏ విధమైన టార్గెట్ లేకుండా ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 2025 కు సంబంధించి ఖరీఫ్ లో వచ్చిన వరి దిగుబడి ఆధారంగా ప్రతి ధాన్యపు గింజలు రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ వారిచే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలోని అన్ని ఆర్ బి కే కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో రైతు భరోసా కేంద్రం లో జిల్లా అంతట ఒక యూనిట్ గా చేసి రైతులు ధాన్యం తమకు నచ్చిన రైస్ మిల్లులో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి జిల్లాలో పడిన పంటకు టార్గెట్లు నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. రైతు పండించిన పంట కొంతమేరకు ప్రభుత్వం కొనుగోలు చేసి మిగిలింది కొనుగోలు చేయకపోవడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ఏ విధమైన టార్గెట్లు లేకుండా రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు విధించిన టార్గెట్లను పెంచి రైతు దగ్గర ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తూ ప్రతి జిల్లాను ఒక యూనిట్ గా పరిగణించాలన్నారు. అన్ని రైస్ మిల్లులు ఆ జిల్లాలోని ఆర్ బి ఎస్ లో కనబడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణం రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ప్రతినిధి వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఘాట్ల పరిశీలించిన ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కార్తీక మాసం నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గోదావరి నది ఒడ్డున ఉన్న పలు స్నానపు ఘాట్లను పరిశీలించారు. కార్తీక మాసం నేపథ్యంలో గోదావరి పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని, ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. కావాల్సినన్ని మహిళలు దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేయాలని, షవర్లు ఏర్పాటు చేయాలని, గోదావరి నది ఒడ్డున ఇసుక వేయాలని సూచించారు.

# హీరో ప్రభాస్ జన్మదిన సేవలు..

### అన్నార్తుల భోజన సమర్పణ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం స్తానిక పుష్కర ఘాట్‌లో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది అన్నార్తుల బోజన సమర్పణ సభ్యుల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి దళిత గిరిజన ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు అల్లు జయరాజ్, సోమబత్తుల చంటి,కోటి, ఆగం, శ్రీకాంత్, దానియేలు, సోమబత్తుల సురేంద్ర, తదితర ఫ్యాన్స్ హాజరయ్యారు.

# బాలిక అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### నిందితులను కఠిన చర్యలు తీసుకోవాలి- సంక్షేమ హాస్టల్లో బాలికలకు పటిష్ట భద్రత కల్పించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమ హాస్టల్ విద్యార్థినిపై అత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని వారిపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ)జిల్లా గర్ల్స్ కన్వీనర్ జ్యోతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గణేష్ చౌక్ లో ఉన్న వసతి గృహానికి వెళ్లి మాట్లాడడం జరిగింది. ప్రస్తుతానికి ఆ బాలిక హాస్పెటల్లో చికిత్స పొందుతుందని తెలిపారు. పోలీసులు ఒక నిందితుడిని పట్టుకోవడం జరిగింది బాలికపై జరిగిన అత్యాచారం ఘటనపై విచారణ వేగవంతం చేసి ఇంకోక నిందితుడిని కూడా పట్టుకోవాలని, వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజమండ్రిలో మాత్రమే కాదు అని రాష్ట్రంలో వరుసగా గురుకుల పాఠశాలలో, సంక్షమ హాస్టల్లో ఉంటున్న బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయని తెలిపారు. బాలికలకు మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం లోపం ఉంది అని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో గురుకుల పాఠశాలలో చదివే బాలికలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని కూడా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్ ఎస్.ఎఫ్.ఐ నాయకులు రాజా పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# రాష్టంలో విద్యార్థినీలకు రక్షణ లేదు

### నిందితులపై ఫోక్సో కేసు నమోదు చెయ్యాలి - దోషులను కఠినంగా శిక్షించాలి
### అత్యాచారానికి గురైన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి.
### ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి - పీడీఎస్ యు జిల్లా కార్యవర్గం డిమాండ్..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఎస్సీ హాస్టల్ లో 10వ తరగతి విద్యార్థినిని అజయ్ అనే యువకుడు తీసుకెళ్లి, మరో యువకుడితో కల్సి అత్యాచారం చేసినట్లు వచ్చిన సమాచారం ఆధారంగా పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ పీడీఎస్యూ జిల్లా కార్యాలయంలో సమావేశం లో మాట్లాడుతూ సోదరుడు సాకుతో వచ్చిన ఆ యువకుడితో బయటకు వెళ్ళడానికి వార్డెన్ పై వత్తిడి తెచ్చి సదరు బాలిక వెళ్లడం, అక్కడ మరో యువకుడితో కల్సి లాడ్జికి వెళ్లి రెండు గంటల తరవాత తీసుకొచ్చి దేవీచౌక్ లో వదిలేసి వెళ్లినట్లు, వంటిపై గాయాలు చూసి వార్డెన్ ఆరా తీయడంతో విషయం మొత్తం చెప్పడం, దీనిపై కాకినాడలో ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు, దీంతో వారు వచ్చి టు టౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెల్సిందని ఆయన పేర్కొన్నారు. దీపావళి రోజు అర్ధరాత్రి 12గంటలు దాటాక వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందించి ఎఫ్ ఐ ఆర్ కట్టారని వార్డెన్ ఉమాదేవి గారిని ఆరా తీస్తే వివరాల్లో తెలిసింది అని ఆయన అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్స్ లో ఇలాంటి ఘటనలు పదుల సంఖ్యలో జరిగాయని అన్నారు. గతంలో మేము ప్రతి హాస్టల్ ముందు సీసీ కెమెరాలు అమర్చాలని సాయంత్రం 6 గంటల తర్వాత బయటకు పర్మిషన్ ఇవ్వవద్దని చెప్పడం స్టూడెంట్స్ తల్లిదండ్రులు , వారి గార్డియన్ మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని చెప్పడం జరిగిందని గుర్తుచేశారు , రాష్ట్రం లో అమ్మాయిల రక్షణ కోసం ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు, ఆప్ ల ద్వారా, మహిళా రక్షక్ ల ద్వారా కంట్రోల్ చేసినట్టుగా చూపిస్తున్నారు ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని ఇంత జరుగుతున్నా ఆ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కానీ విద్యాశాఖ మంత్రినారా లోకేష్ కానీ కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు ఈ ఘటనలో వార్డెన్ కి కూడా మెమో ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లుఎస్ .కిరణ్ కుమార్ తెలిపారు. తునిలో నారాయణ రావు (మున్సిపల్ కౌన్సిలర్ )అనే వృద్ధుడు 8వ తరగతి బాలికగురుకుల స్కూల్ నుండి తాత అని చెప్పి సపోటా తోటలోకి తీసుకెళ్లినట్టుగా సోషల్ మీడియాలో పోస్టు వైరల్ అవ్వడం బాధాకరం అన్నారు.దీనిమీద పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు ఎలాంటి ఘటన జరిగిన హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత నోరు మెదపకపోవడం అనేక అనుమానాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు.

### వాడపల్లి వెంకన్న ఆలయంలో

# పలు వేలం పాటల నిర్వహణ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం పలు వేలం పాటల నిర్వహణ జరిగింది. ఒక సంవత్సర కాలానికి గాను ఆలయంలో కొబ్బరి చెక్కల పాటలకు గాను రూ.1,63,33,333/- లు(గతంలో రూ.60,77,889లు), పటికబెల్లంకు రూ.18,09,000లు (గతంలో రూ.12,35,000లు), తిలకధారణకు రూ.17,99,999లు (గతంలో 15,66,666లు)గా వేలం పాట దారులు పాడుకున్నారు. బహిరంగ వేలం, షీల్డ్ టెండర్లు ఆన్లైన్ టెండర్ల ద్వారా వేలం పాటలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమంలో చిర్ల



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 28వ తేదీన జరగబోవు నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమానికి పోస్టర్ లాంచ్ చేసిన జగ్గిరెడ్డి జక్కంపూడి విజయలక్ష్మి పాటి శివకుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మరియు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు కోనసీమ తిరుమల గా పేరుందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఆలయం వెనుక ఉన్న కళ్యాణ మండపంలో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవంబర్ 28న జరగబోవు నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి కోటి సంతకాల సేకరణలో భాగంగా మొదటి సంతకం చేశారు. జగ్గిరెడ్డి అనంతరం అందరి చేత సంతకాలు చేయించారు. అనంతరం మండల కన్వీనర్లకు, మండల పరిశీలకులకు, గ్రామ పరిశీలకులకు గ్రామ కమిటీలు మరియు కోటి సంతకాల సేకరణ పాంప్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్‌జిఎఫ్ గేమ్స్ నందు గొల్లగూడెం

# ఆదిత్య విద్యార్థుల విజయభేరి




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదిత్య పాఠశాల (గొల్లగూడెం) అమలాపురం విధ్యార్థులు ఇటీవల స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జి ఫ్ గేమ్స్ నందు మండల స్థాయిలో విజయభేరి మ్రోగించి, డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. వారిలో అండర్-17 విభాగంలో ఆర్. చైతన్య సాగర్ షార్ట్ పుట్ లో 3వ స్థానం, టి.మణికంఠ 200 మీ? రన్నింగ్ లో 2వ స్థానం, కె.రుత్విక్ 100 మీ? రన్నింగ్ లో 5వ స్థానం దక్కించుకున్నారు. అండర్-14 విభాగంలో యు. జోయల్ షార్ట్ పుట్ లో 4వ వి.రాజకుమార్ 400 మీటర్స్ రన్నింగ్ లో 2వ స్థానం, 80 మీటర్ల హర్డర్ లో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆదిత్య స్కూల్ చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి , ప్రిన్సిపాల్ కె.లక్ష్మీదేవి, అభినందనలు తెలియజేస్తూ జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కూడా గెలుపొందాలని వారు ఆశిస్తున్నారు.

# కేశినేని కొలికపూడి మ్యాటర్... బాబు సీరియస్



అరబ్ దేశాల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు బుధవారం అక్కడికి వెళ్ళారు. చంద్రబాబు ఆయా దేశాలలో పర్యటిస్తూ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ఏపీ కోసం కష్టపడుతున్నారు. ఇటువంటి కీలక వేళ అధినాయకుడు ప్రయత్నాలను మద్దతుగా నిలవాల్సిన పార్టీ నేతలే బజారున పడుతున్నారు అని అంటున్నారు. ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే అన్నది గురువారం హాట్ టాపిక్ గా మారింది. ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకున్నారు అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ పార్టీని ఇబ్బందుల పాలు చేసింది.

**దుబాయ్ నుంచే బాబు :** ఈ నేపథ్యంలో చంద్రబాబు దుబాయ్ నుంచే నేరుగా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో ఫోన్ ద్వారా మాట్లాడారు. కొందరు నాయకుల వైఖరి మీద ఆయన మండిపడినట్లుగా సమాచారంగా ఉంది. సమస్యలు ఏమైనా ఉంటే సోషల్ మీడియాను వేదికగా చేసుకోవడం మీద ఫైర్ అయినట్లుగా చెబుతున్నారు. నేతలు బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు రచ్చగా మారుతున్న వైనాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఈ తరహా చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు అని అంటున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అలాగే విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విషయంలో ఆయన సీరియస్ అయినట్లుగా చెబుతున్నారు.

**వారితో మాట్లాడొద్దు :** ఇదిలా ఉంటే ఏపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఆ ఇద్దరు నేతలతో తాను మాట్లాడుతాను అని పల్లా చెప్పగా వద్దు మాట్లాడాల్సిన అవసరం ఏదీ లేదని బాబు చెప్పినట్లుగా తెలిసింది. తానే యూఏఈ నుంచి వచ్చిన తరువాత వారిని పిలిచి మాట్లాడుతాను అని బాబు చెప్పారని అంటున్నారు. దాంతో శుక్రవారం ఈ ఇద్దరు నేతలతో పాటు ఉమ్మడి క్రిష్ణా జిల్లా టీడీపీ నేతలతో పల్లా ఏర్పాటు చేసిన సమావేశాన్ని రద్దు చేసినట్లుగా చెబుతున్నారు.

**ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే :** ఇక చూస్తే కనుక తిరువూరు పర్యటనకు ఎంపీ హోదాలో కేశినేని చిన్ని వచ్చారు. అయితే ఆయన మీద ఫేస్ బుక్ వేదికగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి తీవ్ర వ్యాఖ్యలు చేసారు. తనకు ఎమ్మెల్యే టికెట్ కోసం అయిదు కోట్ల రూపాయలను కేశినేని చిన్ని డిమాండ్ చేశారని తాను మూడు విడతలుగా తన బ్యాంక్ ఖాతా నుంచి అరవై లక్షలు పంపించాను అని తన మిత్రుల ద్వారా మరో మూడున్నర కోట్లు ఇచ్చాను అని చెప్పారు. ఎంపీ మీద ఈ విధంగా తీవ్ర స్థాయిలోనే కొలికపూడి విమర్శలు చేయడం చర్చనీయాంశం అయింది. అంతే కాదు జగన్ మీద పోరాటం చేసి తాను రాజకీయంగా ఎదిగాను అని చెప్పుకున్నారు.

**చిన్ని కౌంటర్ :** ఇక ఎంపీ హోదాలో చిన్ని కూడా ఎమ్మెల్యే కొలికపూడి కామెంట్స్ ని ఖండించారు. తనను ఒకనాడు మంచిగా చెప్పిన ఎమ్మెల్యే ఈ విమర్శలు చేయడమేంటి అన్నారు. ఆయనే వాటికి జవాబు చెప్పాలని అన్నారు. తాను ఎవరికైనా తన సొంత నిధుల నుంచి సాయం చేస్తాను తప్ప ఒకరి నుంచి రూపాయి తీసుకునేది లేదని అన్నారు. అయితే అన్ని ఆధారాలతో శుక్రవారం మరోసారి ఫేస్ బుక్ వేదికగా తాను చెప్పాల్సిన విషయాలు చెబుతాను కొలికపూడి ట్విస్ట్ ఇవ్వడం విశేషం. దీంతో ఈ వివాదం సోషల్ మీడియాలో పెద్ద చర్చగా మారింది. దాంతో చంద్రబాబు సీరియస్ అయ్యారు అని అంటున్నారు. ఆయన వచ్చాక ఏ రకమైన నిర్ణయం తీసుకుంటారో వారితో చర్చించిన మీదట ఏ రకమైన ఆదేశాలు ఇస్తారో అన్నది చర్చగా ఉంది.

# పవన్ విషయంలో జగన్ ఎందుకలా..?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈ మధ్య కాలంలో మీడియా సమావేశాలు ఎక్కువగా నిర్వహిస్తున్నారు. అంతే కాదు ఆయన ఎక్కడికి అయినా పర్యటనలకు వెళ్ళినప్పుడు కూడా మీడియాను అడ్రస్ చేస్తున్నారు. అయితే ఆయన ఫోకస్ అంతా చంద్రబాబు ఆ తరువాత లోకేష్ మీదనే పెడుతున్నారని అంటున్నారు. అదే సమయంలో టీడీపీ కూటమిలో మిత్రులు అయిన జనసేన బీజేపీ గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు అని గుర్తు చేస్తున్నారు ఇక ఏ మాత్రం వీలు అయితే కేంద్ర ప్రభుత్వం అంటూ ఒకటి రెండు మంచి మాటలు చెబుతున్నారు. మరి దీని వెనక జగన్ రాజకీయ వ్యూహం ఏమిటి అన్నదే చర్చగా ఉంది.

**పవన్ ఊసే లేకుండా :** ఏపీలో గతంలో అయితే పవన్ ని వైసీపీ ఎంతో ఎక్కువగా విమర్శించింది. తాము అధికారంలో ఉన్న అయిదేళ్ళ కాలంలో పవన్ ని బాగా టార్గెట్ చేసింది. ఇక దశలో అయితే చంద్రబాబుని పక్కన పెట్టి మరీ పవన్ నే లక్ష్యంగా చేసుకున్నారు. దాని ఫలితం ఏమిటి అన్నది 2024 ఎన్నికలు రుజువు చేశాయి. పవన్ ని వైసీపీ అప్పట్లో అంతగా విమర్శించడానికి కారణం ఆయన పార్టీని లైట్ తీసుకోవడం. అంతే కాదు అతి ధీమాగా ఉండడం. కానీ పవన్ ని అంటే ఒక బలమైన సామాజిక వర్గం మండిపోతుంది అన్నది వైసీపీకి అర్థం అయ్యేసరికి పుణ్య కాలం గడచిపోయింది. దాంతో సీఎం గా ఉన్నపుడు జగన్ వ్యక్తిగత విషయాల మీద కూడా విమర్శలు చేసిన జగన్ గత పదహారు నెలలుగా విపక్షంలో ఉన్నపుడు మాత్రం ఆయన ఊసే ఎత్తడం లేదు.

**వ్యూహాత్మకంగానే :** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉంది. అయితే అందులో జనసేనకు 21 సీట్లు బీజేపీకి 8 సీట్లు ఉన్నాయి. ఇక మిగిలిన 135 సీట్లు టీడీపీకే ఉన్నాయి. టీడీపీ అలా పెద్దన్నగా ఉంది. ఇక మొత్తం మంత్రులలో 20 మంది టీడీపీకి చెందిన వారే ఉన్నారు. ఇక ప్రభుత్వంలో ఆధిపత్యం కూడా ఎక్కువగా టీడీపీదే అవుతోంది. దాంతోనే టీడీపీనే వైసీపీ వ్యూహాత్మకంగా టార్గెట్ చేస్తోంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే పవన్ ని విమర్శించడం వల్ల లాభం పెద్దగా లాభం ఏమీ లేకపోగా భారీగా నష్టం అయితే వాటిల్లుతోందని కూడా అంచనా వేస్తోంది.

**ఆ సామాజిక వర్గం కోసం :** ఏపీలో రాజకీయం మారాలంటే బలమైన కాపు సామాజిక వర్గం చేతిలోనే ఉంది. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో 70 దాకా ప్రభావితం చేసే సత్తా కాపులలో ఉంది. వారు ఎవరిని కరుణిస్తే వారే సీఎం చెయిర్ లో కూర్చుంటారు 2014లో టీడీపీకి మద్దతు ఇచ్చిన కాపులు 2019 నాటికి వైసీపీ వైపు ఫేస్ టర్నింగ్ ఇచ్చుకున్నారు. ఇక 2024 ఎన్నికల్లో కూటమి మొత్తానికి జై కొట్టేశారు. దాంతో వైసీపీకి దారుణమైన ఫలితాలు వచ్చాయి. అయితే ప్రతీ ఎన్నికకూ కాపులు తమ నిర్ణయాన్ని మార్చుకుంటారు. ఆ విధంగా ఏపీలో ఒక ట్రాక్ రికార్డు అయితే 1983 నుంచి ఉంది. అందుకే 2029 ఎన్నికల మీద ఆశతో ఉన్న వైసీపీ కాపులను దగ్గర చేసుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలో వారు ఎంతగానో అభిమానించే పవన్ కళ్యాణ్ విషయంలో సైలెంట్ గా ఉండడమే బెటర్



అని వైసీపీ అధినాయకత్వం ఉందని అంటున్నారు.

**మీడియా ప్రశ్నకు అలా :** ఇక తాజాగా తాడేపల్లి వైసీపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఒక విలేకరి కీలక ప్రశ్న సంధించారు. చిరంజీవి సహా సినీ ప్రముఖులు జగన్ సీఎం గా ఉన్న కాలంలో వచ్చి కలిసారని, అయితే వారికి సరైన గౌరవం దక్కలేదని అప్పట్లో పవన్ సహా అంతా విమర్శించారు కదా అని అడిగారు. తాజాగా అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ ఆ విలేకరి అడిన ప్రశ్నకు జగన్ మాత్రం బాలయ్య వ్యాఖ్యల మీదనే వివరణ ఇచ్చి ఊరుకున్నారు. సినీ ఇండస్ట్రీ మొత్తం యాంటీ అవడానికి అప్పట్లో జరిగిన ప్రచారం గురించి ఆయన ప్రస్తావించినా జగన్ వాటి జోలికి పోలేదు. దీనికి కారణాలు ఏమై ఉంటాయన్నది చూస్తే ఏకంగా మెగాస్టార్ చిరంజీవే బాలయ్య వ్యాఖ్యలను ఖండించి జగన్ బాగానే చూసుకున్నారు అని చెప్పారు. పైగా అప్పట్లో పవన్ సహా అంతా చేసిన విమర్శల గురించి ఇపుడు మరోసారి తవ్వుకోవడం అనవసరం అన్నట్లుగానే ఆయన వాటిని వదిలి పెట్టి ఉంటారు అన్న చర్చ అయితే సాగుతోంది. మొత్తానికి వైసీపీ మాత్రం ఈసారి కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా సామాజిక కోణంతో పాటు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది.

# విద్యుత్ చార్జీల మోతకు కారణం ఇదే..

## ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ఆరోపణలు!

అవును... ఏపీ ఎస్పీడీసీఎల్ మాజీ ఛైర్మన్ సంతోష్ రావు హయాంలో భారీగా అవినీతి జరిగిందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరావు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లో జరిగిన భారీ అవినీతి కారణంగానే రాష్ట్రంలో వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం పడుతోందని మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. డిస్కంలో రూ.40వేల కోట్ల అవినీతి జరిగిందని.. విచారణ జరిపించాలని అన్నారు. అవును... ఏపీ ఎస్పీడీసీఎల్ మాజీ ఛైర్మన్ సంతోష్ రావు హయాంలో భారీగా అవినీతి జరిగిందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరావు ఆరోపించారు. తిరుపతిలోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సీఎండీ శివశంకర్ ను కలిసిన ఆయన... డిస్కంలో రూ.40వేల కోట్ల అవినీతి జరిగిందని.. విచారణ జరిపించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కర్మను తప్పించుకోగలమేమో గానీ, కరెంటు బిల్లును మాత్రం తప్పించుకోలేమని మొదలుపెట్టిన ఆయన... మన పిల్లలైనా ఆ బిల్లులు కట్టాల్సిందే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో చేసిన అవినీతికి సామాన్య వినియోగదారుడు ఎందుకు భారం మోయాలని ఆయన ఈ సందర్భంగా



ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో సంతోష్ రావు ఇష్టానుసారంగా ప్రవర్తించారని.. 2023లో రూ.కోట్లలో అవినీతి బయటపడిందని.. రూపాయి విలువ చేసే వస్తువును మూడు రూపాయలకు కొనుగోలు చేసి, ఆ భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయమని అన్నారు. విద్యుత్ రంగంలో గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని ఏబీ వెంకటేశ్వరరావు తెలిపారు. అయితే... గత ప్రభుత్వ హయాంలో అలా జరిగితే.. ప్రభుత్వం మారినా సంతోష్ రావు మాత్రం కొనసాగారని.. 12 సార్లు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద సమాచారం అడిగినా ఇవ్వలేదని.. ఆయన అవినీతిపై సంపూర్ణ ఆధారాలు సేకరించామని తెలిపారు. అధికారులు, కంపెనీలు కుమ్మక్కై అవినీతి సొమ్మును పంచుకున్నారని ఆరోపించారు. వాళ్లకు రూ.23 లక్షలు, 10 ఎకరాలు ప్రజాధనం నుంచి ఎలా ఇచ్చారు?: మరోవైపు కందుకూరు హత్య కేసులో లక్ష్మినాయుడు కుటుంబానికి ప్రభుత్వ సాయంపై ఏబీ వెంకటేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా... రాష్ట్రంలో హత్యలు, కుల గొడవలపై దృష్టి పెడుతున్నారని.. ఏడాదికి 900 హత్యలు జరుగుతుంటే అందరికీ పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. కాగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుఫున లక్ష్మీనాయుడు భార్యకు రెండెకరాల భూమి, రూ.5 లక్షల నగదు అందిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా... లక్ష్మీనాయుడు ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమితో పాటుగా రూ.5లక్షల నగదును బ్యాంకులో ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనలో గాయపడిన పవన్ కు నాలుగు ఎకరాల భూమి, ఐదు లక్షల రూపాయల నగదును, భార్గవ్ కు మూడు లక్షలు పరిహారం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. దీనిపైనే ఏబీ వెంకటేశ్వర రావు అభ్యంతరం వ్యక్తం చేశారు!

# ముగిసిన లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన.. చివరి రోజూ బిజీబిజీ!



ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ చివరి రోజుకూడా బిజీ బిజీగా గడిపారు. బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి(హెడ్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్)లతో మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ... లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్ లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియా, హాంగ్ కాంగ్ తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తాము బలమైన ఉనికి కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా వచ్చే నెలలో విశాఖపట్నంలో జరగనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు వస్తామని హామీ ఇచ్చారు. కాగా.. మంత్రి నారా లోకేష్.. ఈ నెల 19న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. మొత్తం 5 రోజుల పర్యటనలో ఆయన ఆ దేశంలోని పారిశ్రామిక వేత్తలను కలుసుకున్నారు. పెట్టుబడులు పెట్టాలని కోరారు. అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థలను సందర్శించారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థలకు దిశానిర్దేశం చేయడంతోపాటు.. మరిన్ని అవకాశాలు కల్పించేలా సహకరించాలని కోరారు.

# 'ఆసియాన్'కు వర్చువల్‌గా

**న్యూఢిల్లీ**

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో ఈ నెల 26 నుంచి 28వ తేదీ దాకా జరుగనున్న అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఆసియన్ నేషన్స్(ఆసియాన్) 22వ శిఖరాగ్ర సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా హాజరుకానున్నారు. ఆయన గురువారం మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడారు. ఆసియాన్ సదస్సుకు స్వయంగా హాజరుకాలేనని, వర్చువల్‌గా ప్రసంగిస్తానని తెలియజేశారు. "నా మిత్రుడు అన్వర్ ఇబ్రహీంతో చక్కటి సంభాషణ జరిగింది. ఆసియాన్‌కు సారథ్యం వహిస్తున్నందుకు ఆయనకు అభినందనలు తెలియజేశా. వచ్చేవారం జరిగే సదస్సు విజయవంతం కావాలని కోరుకుంటున్నా. ఈ సదస్సులో వర్చువల్‌గా పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఆసియాన్–ఇండియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నదే నా ఆకాంక్ష" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. షెడ్యూలింగ్ సమస్య వల్లే మోదీ ఆసియాన్ సదస్సుకు వెళ్లలేకపోతున్నట్లు తెలుస్తోంది. ఆయనకు బదులు ఈ సదస్సులో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం హాజరు కాబోతున్నారు.

మలేషియాలో మోదీ, ట్రంప్ ప్రత్యేకంగా సమావేశమవుతారని తొలుత ప్రచారం జరిగింది. మోదీ గైర్హాజరు కానుండడంతో ఈ భేటీ లేనట్లే. అలాగే మోదీ మలేషియాకు వెళ్లడం లేదు కాబట్టి కాంబోడియా పర్యటన కూడా వాయిదా పడినట్లేనని స్పష్టమవుతోంది. ఆసియాన్ 1967 ఆగస్టు 8న ఐదు దేశాలతో ఏర్పాటయ్యింది. ప్రస్తుతం ఈ కూటమిలో ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, బ్రూనై, వియత్నాం, లావోస్, మయన్మార్, కాంబోడియా దేశాలకు సభ్యత్వం ఉంది. ఆసియాన్%–%భారత్ మధ్య 1992లో భాగస్వామ్యం మొదలయ్యింది. 1995 డిసెంబర్‌లో పూర్తిస్థాయి భాగస్వామ్యంగా, 2002లో శిఖరాగ్ర స్థాయి భాగస్వామ్యంగా, 2012లో వ్యూహాత్మక భాగస్వామ్యంగా సంబంధాలు బలపడ్డాయి. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ తదితర రంగాల్లో ఇరుపక్షాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఆసియాన్ సదస్సుకు స్వయంగా హాజరుకాకూడదని, వర్చువల్‌గా ప్రసంగించాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ గురువారం 'ఎక్స్'లో తప్పుపట్టారు. మోదీ కౌలాలంపూర్‌కు వెళ్లకపోవడానికి అసలు కారణం వేరే ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురుపడకుండా తప్పించుకోవడానికే మోదీ ఆసియాన్ సదస్సుకు దూరంగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశానంటూ ట్రంప్ ఇప్పటిదాకా 53 సార్లు చెప్పారని అన్నారు. అలాగే రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు చేయదనిమోదీ హామీ ఇచ్చారంటూ కూడా ఐదుసార్లు చెప్పారని గుర్తుచేశారు. ట్రంప్ ప్రకటనలను మోదీ కనీసం ఖండించలేదని ఆరోపించారు. పైగా ట్రంప్‌ను ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారని మండిపడ్డారు. ట్రంప్‌ను స్వయంగా కలిసి మాట్లాడే ధైర్యం మన ప్రధానమంత్రికి లేదని జైరామ్ రమేశ్ ధ్వజమెత్తారు.

# బీహార్‌కు డబుల్ ట్రబుల్

**పాట్నా**

ఎన్డీఏ పాలనలో బీహార్ చతికిలపడింది. సంక్షేమ రాజ్యం కుప్పకూలడం రాష్ట్రవ్యాప్తంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. వంతెనలు కూలడం దగ్గర నుంచి పేదరికం, ఆకలి, ఉపాధి లేమి, ఆర్థిక వ్యవస్థ పతనం రాష్ట్రాన్ని తిరోగమనం పట్టించాయి. 'డబుల్ ఇంజిన్' పాలనతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిస్తామన్న బీజేపీ, జేడీయూ నేతలు.. రాష్ట్రాన్ని అంతకంతకూ వెనక్కి నెట్టారు. ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమికి ఎదురుదెబ్బ తథ్యమని విశ్లేషకులు చెబుతున్నారు.

**కూలుతున్న వంతెనలు**

బీహార్‌లో వంతెనలు కూలడం సాధారణంగా మారింది. అగువాని–సుల్తాన్‌గంజ్ వంతెన నిర్మాణం 2014లో ప్రారంభమైంది, పదేళ్ల తర్వాత కూడా దీని నిర్మాణం కొనసాగుతూనే ఉంది. రూ.1,700 కోట్లతో నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణంలో ఉండగానే చాలాసార్లు మధ్య మధ్యలో కూలిపోతున్నది. అవినీతి, నిర్లక్ష్యం, లోపభూయిష్టమైన, తప్పుడు విధానాలు ఈ దుస్థితికి దారి తీశాయి.

**నీతి ఆయోగ్ నివేదికతో తేటతెల్లం**

నీతి ఆయోగ్‌కు చెందిన ఎస్‌డీజీ (సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు) ఇండియా ఇండెక్స్ 2023–24 ప్రకారం, బీహార్ దేశంలోని అత్యంత దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్రం. పేదరికం, ఆకలి, నాణ్యమైన విద్య, ఉపాధి, ఆర్థిక వృద్ధి వంటి సూచీల్లో బీహార్ దయనీయ స్థితిలో ఉంది. బీహార్ ప్రభుత్వం రెండేళ్ల క్రితం ప్రచురించిన కుల సర్వే నివేదిక ప్రకారం, రోజుకు రూ.200 కన్నా తక్కువ సంపాదిస్తున్న కుటుంబాలు రాష్ట్రంలో 94 లక్షలు ఉన్నాయి. ఎస్సీలు 43 శాతం మంది, ఎస్టీలు 43 శాతం మంది, అత్యంత తీవ్రంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు 34 శాతం మంది, జనరల్ క్యాటగిరీకి చెందినవారు 25 శాతం మంది పేదరికంలో మగ్గిపోతున్నారు.

**కేటాయించిన నిధులు ఎక్కడికి పోయాయి?**

నిధుల కేటాయింపు జరిగింది కానీ అవి ఎక్కడికి పోయాయి? ప్రజా సేవల మెరుగుదలకు మాత్రం వెళ్లలేదు. ఈ సందర్భంగా పాఠశాలలు, దవాఖానల పరిస్థితిని గమనించాలి. రాష్ట్రంలోని 20,000కుపైగా పాఠశాలల్లో సరైన విద్యుచ్ఛక్తి సదుపాయం లేదు. 2 శాతం కన్నా తక్కువ పాఠశాలల్లో మాత్రమే డిజిటల్ లైబ్రరీలు ఉన్నాయి. స్కూల్ డ్రాప్‌ఔట్ రేట్ దేశంలోనే అత్యధికం.

**దవాఖానల్లో వైద్యులు, సిబ్బంది కొరత**

అత్యధిక దవాఖానల్లో తగిన సంఖ్యలో వైద్యులు, స్పెషలిస్టులు లేరు. గ్రామీణ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది కొరత 90 శాతానికి చేరింది. ప్రతి ముగ్గురిలో ఇద్దరు మహిళలు ఎనిమిక్. తగినంత ఆహారం పొందుతున్న శిశువులు 11% కన్నా తక్కువ. ఐదేళ్ల లోపు వారిలో 40% మందికిపైగా వయసుకు తగినట్లుగా ఎదగడం లేదు.

**వలసపోతున్న యువత**

యువతకు ఉద్యోగ, ఉపాధి, ఆదాయ అవకాశాలు లేకపోవడంతో గౌరవప్రదమైన జీవనం కోసం తమ ఇళ్లను వదిలిపోతున్నారు. యువతలో నిరుద్యోగం రెండంకెల సంఖ్యలో ఉంది. విద్యావంతులకు ఉద్యోగం దొరకడం కష్టంగా మారింది. ప్రతి ఐదుగురు గ్రాడ్యుయేట్లలో కనీసం ఒకరు ఉపాధి పొందలేకపోతున్నారు.

**వ్యవసాయం పట్ల నిర్లక్ష్యం**

బీహార్ వంటి వ్యవసాయిక రాష్ట్రంలో విధానాలు రైతులకు మంచి ఆదాయాన్ని ఇచ్చేవిగా ఉండాలి. బాధ్యతాయుతమైన ప్రభుత్వం అయితే, ఫుడ్ ప్రాసెసింగ్, గోదాములు, కోల్డ్ స్టోరేజిలు వంటివాటిలో పెట్టుబడులు పెట్టి ఉండేది. గడచిన దశాబ్దంలో బీహార్‌లో 13 కోల్డ్ స్టోరేజిలు మాత్రమే వచ్చాయి. వ్యవసాయోత్పత్తులను అధిక విలువగల ఉత్పత్తులుగా మార్చలేకపోవడం వల్ల మఖానా, పండ్లు, కూరగాయల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

**దయనీయ స్థితిలో శాంతిభద్రతలు**

రాష్ట్రానికి పెట్టుబడులు రాకపోవడానికి ప్రధాన కారణాల్లో ఒకటి శాంతిభద్రతలు దయనీయస్థితిలో ఉండటం. ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా కొన్ని నెలల క్రితం పాట్నాలో హత్యకు గురయ్యారు. ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో దాదాపు ఎనిమిది మంది ప్రముఖ వ్యాపారవేత్తలు హింసాత్మక దాడులకు గురయ్యారు. 2021 నుంచి 2023 మధ్య కాలంలో నేరాలు 25 శాతం పెరిగాయి.

# సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో పురోగతి

**ఆదర్శ బ్లాకులుగా ఆకాక్షింత బ్లాకులు**

**40 సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో 100 శాతం ప్రగతి**

**మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధి**

**పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు**





**విజయవాడ**

జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చదిద్దేందుకు విశేష కృషిచేయడం జరుగుతోందని.. పెనుగంచిప్రోలులో 40 సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో 100 శాతం పురోగతితో పాటు మిగిలిన సూచికల్లోనూ అభివృద్ధి చెంది ప్రగతి నమోదైనట్లు పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు అన్నారు. సెంట్రల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు ఆకాంక్షిత మండలమైన పెనుగంచిప్రోలులో గురువారం విస్తృతంగా పర్యటించారు. తొలుత గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, అందుబాటులో ఉన్న ఔషధాలు, వ్యాక్సినేషన్ గది, ప్రసూతి వైద్య సేవల గది, వ్యాధి నిర్ధారణ కేంద్రం తదితరాలను పరిశీలించారు. ఆసుపత్రి ద్వారా అందుతున్న ప్రసూతి సేవలు, టీబీ వైద్య సేవలు, నిక్షయ్ మిత్రా ప్రచార కార్యక్రమం అమలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకాని వేంకటరత్నం ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. డ్రాపౌట్లు ఎవరైనా ఉన్నారా? వారిని తిరిగి బడికి వచ్చేందుకు ఏం చేస్తున్నారు? ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చే పేదల పిల్లలను సరైనవిధంగా గుర్తించి విద్య అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మక మెగా పీటీఎం కార్యక్రమం గురించి ఉపాధ్యాయులు వివరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అమలుచేస్తున్న మెనూను ప్రభారీ అధికారి పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి.. చిన్నారులతో ముచ్చటించి, వారి నైపుణ్యాలను పరిశీలించారు. చిన్నారుల శారీరక అభివృద్ధితో పాటు మేధో అభివృద్ధికి అమలుచేస్తున్న ప్రణాళికలు, ఆటపాటల ద్వారా విద్యను అందిస్తున్న తీరును పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం మెనూతో పాటు న్యూట్రిషన్ కిట్లను పరిశీలించారు. గ్రామంలోని పశుచికిత్సా కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులతో ముచ్చటించారు. సంచార పశువైద్య శాల (1962 హెల్ప్‌లైన్)ను పరిశీలించారు. ఇప్పటికే గాలికుంటు వ్యాధికి 98 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని, 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ కంట్రోల్డ్ పౌల్ట్రీ, యానిమల్ హాస్టల్స్, మినీ గోకులాలు తదితరాల గురించి కూడా అధికారులు వివరాలు అందించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పశుసంవర్ధక రంగం ద్వారా అధిక ఆదాయాలు పొందొచ్చని.. ఇందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుబాటులో ఉంచిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభారీ అధికారి అశోక్‌బాబు రైతులకు సూచించారు. ముండ్లపాడు గ్రామంలోనూ అశోక్ బాబు పర్యటించారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్‌బాబు ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో అభివృద్ధి సాధించేలా దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను కేంద్రం ప్రకటించగా.. ఇందులో ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ–వ్యవసాయ అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి ఇలా అయిదు ఇతివృత్తాలకు సంబంధించి మొత్తం 40 సూచికలు ఉన్నాయని.. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్లడం జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు ఈ విధంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. ఈ రెండు మండలాలు స్పెషల్ డ్రైవ్ కింద ఆరు సూచికల్లో (గర్భిణీల రిజిస్ట్రేషన్ – వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్) 100 శాతం ఫలితాలు సాధించడంతో ఇటీవల నీతి ఆయోగ్ బంగారు పతకాలను కూడా సాధించి నట్లు ఏబీపీ అధికారులు వివరించారు. త్వరలో పీహెచ్‌సీకి రెగ్యులర్ డాక్టర్లు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, ఎంపీపీ ఎం.గాంధీ, జెడ్‌పీటీసీ వి.నాగమణి, పెనుగంచిప్రోలు సర్పంచ్ వి.పద్మకుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశుసంవర్ధక అధికారి డా. కె.విద్యాసాగర్, ఏబీపీ కోఆర్డినేటర్లు జి.మోహన్ సందీప్, పి.శ్రీనివాస్, ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి పాల్గొన్నారు.

# సీఎం అభ్యర్థి తేజస్వి



**పట్నా**

బిహార్ శాసనసభ ఎన్నికల్లో విపక్ష మహాకూటమి (మహాగఠ్‌బంధన్) తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ పేరు ఖరారైంది. ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా 'వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ' (వీఐపీ) అధినేత ముఖేశ్ సాహ్నీ పేరును నేతలు ప్రకటించారు. ఇతర వర్గాల నుంచి మరికొందరిని కూడా డిప్యూటీ సీఎంలుగా తీసుకుంటామని తెలిపారు. కూటమిలో విభేదాలను సర్దుబాటు చేయడానికి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాత్ సమక్షంలో కూటమి నేతలు గురువారం పట్నాలో సమావేశమయ్యారు. అనంతరం కిక్కిరిసిన విలేకరుల సమావేశంలో ఈ పేర్లను వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆమోదం ఈ ఎంపికలకు ఉందని గెహ్లాత్ చెప్పారు. 'ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీకి మద్దతివ్వాలని నిర్ణయించాం. ఆయనకు ఎంతో భవిష్యత్తు, ప్రజల అండ ఉన్నాయి. ఉద్యోగాలు, ఇతర హామీలకు ఆయన కట్టుబడి ఉంటారు' అని చెప్పారు.

**20 నెలల్లో చేసి చూపిస్తా: తేజస్వి**

కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాకుండా.. బిహార్ అభివృద్ధి కోసం తాము చేతులు కలిపామని తేజస్వి చెప్పారు. "అవినీతి, నేరం అనే ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి కలిసి పనిచేస్తాం. 20 ఏళ్లు అధికారంలో ఉన్న ఆ కూటమి ఈసారి నీతీశ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించకుండా ఆయనకు 'అన్యాయం' చేసింది. ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకుంటారని కేంద్ర మంత్రి అమిత్‌షా తాజాగా పేర్కొనడమే దానికి గట్టి నిదర్శనం. గతంలో లేని సాంకేతిక కారణాలు ఇప్పుడెందుకు చెబుతున్నారు? ఇప్పటివరకు సీఎం ఎవరనేది చెప్పే మీడియా సమావేశాన్నే ఎన్డీయే నిర్వహించలేదు. ప్రజలు మాకు అధికారమిస్తే.. 20 ఏళ్లలో ఎన్డీయే చేయని పనిని 20 నెలల్లో పూర్తిచేస్తాం. ప్రభుత్వ ఉద్యోగం లేకుండా ఏ కుటుంబం ఉండదని మేం ప్రతిజ్ఞ చేశాం" అని చెప్పారు.

## వికాసానికి- వినాశానికి మధ్య పోరు

**బిహార్ ఎన్నికలపై బీజేపీ చీఫ్ నడ్డా వ్యాఖ్య**

**ఔరంగాబాద్/హాజీపూర్**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అధికార ఎన్డీయే వికాసానికి, విపక్షాల ఇండియా కూటమి వినాశానికి మధ్య జరుగుతున్న పోరుగా బీజేపీ చీఫ్ జేపీ నడ్డా అభివర్ణించారు. గురువారం ఆయన ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఔరంగాబాద్, వైశాలి జిల్లాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. ఇరవయ్యేళ్ల పాలనలో సీఎం నితీశ్ కుమార్ రాష్ట్రంలో జంగిల్‌రాజ్‌ను అంతం చేశారన్నారు. బిహార్ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే పాటుపడుతోందని చెప్పారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అందుకే ఈ ఎన్నికలు వికాసానికి, వినాశానికి మధ్య జరుగుతున్న పోరాటం వంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నడ్డా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఆ పార్టీని చిన్నవైన భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నభుక్కుగా ఆయన పేర్కొన్నారు. యువతకు ఉద్యోగావకాశాల కల్పనతోపాటు, వలసలకు చెక్ పెడతామంటూ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇస్తున్న హామీలను ప్రస్తావిస్తూ నడ్డా.. గతంలో ఆ పార్టీ నేతలు పాల్పడిన 'భూమికి బదులుగా ఉద్యోగాలు'కుంభకోణం గుర్తుకు వస్తోందని వ్యాఖ్యానించారు. భారీ ఉద్యోగాల కల్పన వట్టిదేనంటూ ఆయన వీరందరికీ వేతనాలను చెల్లించేందుకు నిధులెక్కడి నుంచి తీసుకువస్తారని ప్రశ్నించారు.

## రైతులకు సకాలంలో సాగునీటి సరఫరా

- ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం
- ఐడీసీ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని.
- అధికారులతో కలిసి లిఫ్ట్ ల పరిశీలన



**మైలవరం**

రైతులకు సకాలంలో సవ్యంగా సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకునే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సహకారంతో ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పలు ఎత్తిపోతల పథకాలను ఆమె ఐడీసీ అధికారులతో గురువారం పరిశీలించారు. జి.కొండూరు మండలంలో హవేలి ముత్యాలంపాడు, మైలవరం మండలంలోని దాసుళ్లపాలెం, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి, మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామాల్లో ఆయా చెరువులకు, వాటి పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలను అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని గురువారం పరిశీలించారు. జోరున వర్షం పడుతున్నప్పటికీ ఆమె పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా అక్కడి పంపు హౌస్లు, కాలక్రమంలో అవి నిధుల సౌలభ్యత, నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న వైనాన్ని గుర్తించారు. కొన్ని చోట్ల మోటార్లు తుప్పు పట్టి శిథిలావస్థకు చేసిన స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఐడీసీ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. దీనివల్ల వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే అన్నదాతలు సాగునీటి ఇబ్బందులతో ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. కానీ, సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకాల నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైతులకు సాగునీటి అవస్థలు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అన్నీ సవ్యంగా పని చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐడీసీ ఈఈ చెన్నయ్య రెడ్డి, ఏఈఈ విజయ్ చంద్ర, ఏఈ అజయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్, మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెమ్ సురేష్, టీడీపీ సీనియర్ నేత పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### మెటా ఏఐ యూనిట్‌లో 600 మంది ఉద్యోగుల తొలగింపు




గ్లోబల్ టెక్ దిగ్గజం మెటా భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమైనట్టు సమాచారం. కంపెనీకి చెందిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ విభాగంలో ఏకంగా 600 మందిని సాగనంపేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. దీని గురించి ఇప్పటికే కంపెనీ ఆయా ఉద్యోగులకు మెమో జారీ చేసిందని, ఈ నిర్ణయంతో ఫేస్‌బుక్ ఏఐ రీసెర్చ్, ప్రోడక్ట్ ఏఐ, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితం అయ్యారని సమాచారం. కొత్తగా ఏర్పాటైన టీబీడీ ల్యాబ్‌కు చెందిన ఉద్యోగులపై మాత్రం ఎటువంటి ప్రభావం ఉండదని, ఇందులో నియామకాలు కొనసాగుతాయని తెలుస్తోంది. తాజా తొలగింపులతో కంపెనీ తన కార్యకలాపాలను మరింత వేగవంతంగా కొనసాగిస్తుందని కంపెనీ తన మెమోలో పేర్కొంది. లేఆఫ్ ద్వారా అనవసర పనులు తగ్గి, ఉన్న ఉద్యోగులు మరింత శ్రద్ధగా, ప్రభావవంతంగా పనిచేస్తారని మెటా ప్రతినిధి అలెగ్జాండర్ వాంగ్ చెప్పారు. అయితే, లేఆఫ్‌కు గురైన ఉద్యోగులకు కంపెనీలోనే ఇతర విభాగాల్లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పిస్తున్నామని మెటా స్పష్టం చేసింది.

### డీప్‌ఫేక్‌ల అడ్డుకట్టకు యూట్యూబ్ కొత్త ఏఐ టూల్




కంటెంట్ క్రియేటర్లకు మరింత భద్రత అందించేందుకు యూట్యూబ్ సరికొత్త ఏఐ టూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'లైక్‌నెస్ డిటెక్షన్ టూల్' పేరుతో ప్రారంభించిన ఈ టెక్నాలజీ ఆధారంగా ఏఐను ఉపయోగించి రూపొందించిన, ఎడిట్ చేసిన డీప్‌ఫేక్ వీడియోలను గుర్తించవచ్చు.ఏఐను వాడి కంటెంట్‌ను క్రియేట్ చేసే ధోరణి పెరిగిన నేపథ్యంలో యూజర్ల రక్షణ కోసం ఈ ఏఐ టూల్‌ను తీసుకొచ్చామని యూట్యూబ్ వెల్లడించింది. ఈ టూల్‌ను ఉపయోగించి కంటెంట్ క్రియేటర్లు వారి ఫేస్ లేదా వాయిస్‌ను అనుమతి లేకుండా వాడుకుని ఏఐ వీడియోలను ఎవరైనా రూపొందిస్తే, వాటిని తొలగించమని కోరే వీలు కల్పిస్తుంది. ఈ టూల్ యూట్యూబ్ స్టూడియోలోని కంటెంట్ డిటెక్షన్ విభాగంలో ఉంటుంది. దీన్ని ఉపయోగించడానికి కంటెంట్ క్రియేటర్లు తమ గుర్తింపును ధృవీకరించాలి. ఫోటో ఐడీతో పాటు సెల్ఫీ వీడియో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని యూట్యూబ్ తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత లైక్‌నెస్ డిటెక్షన్ టూల్ కంటెంట్ క్రియేటర్ల ఫేస్, వాయిస్ వాడి చేసిన ఏఐ వీడియోలను గుర్తించి, అలర్ట్ చేస్తుంది. దానివల్ల వారు సదరు వీడియో, ఛానెల్ పేరు, వ్యూవ్స్ లాంటి వివరాలను చూసే ఆస్కారం లభిస్తుంది. ఆపై డీప్‌ఫేక్ వీడియోలను తొలగించడానికి రిక్వెస్ట్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది. ప్రస్తుతం ఈ టూల్‌ను యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్ మెంబర్స్‌కు మాత్రమే అందిస్తున్నామని, 2026 నాటికి కంటెంట్ క్రియేటర్లందరికీ అందుబాటులోకి తెస్తామని యూట్యూబ్ పేర్కొంది.

# రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు




అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది.డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది.జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 5 లక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేస్తున్న అమెజాన్



ప్రపంచమంతా ఇప్పుడు అత్యాధునిక టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బాట పడుతోంది. అనేక సంస్థలు ఏఐని అందిపుచ్చుకోవడానికి సిద్ధపడుతున్నాయి. దీనివల్ల ఉద్యోగులకు చెల్లించే ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తున్నాయి. తాజాగా గ్లోబల్ ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగుల స్థానంలో ఏఐని భర్తీ చేయాలని భావిస్తున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి కీలక సమాచారం ఉన్న డాక్యుమెంట్లు లీకైనట్లు తెలిపింది. 2033 నాటికి దాదాపు 5,00,000 మంది ఉద్యోగులకు బదులుగా రోబోలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.అమెజాన్‌కు చెందిన రోబోటిక్స్ టీమ్ కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75 శాతం ఆటోమేషన్‌కు మార్చడానికి పరిశీలిస్తోంది. దీనివల్ల 2027 నాటికి సుమారు 1.60 లక్షల నియామకాల బదులు ఏఐని ఉపయోగించనుంది. అంతేకాకుండా మనుషుల స్థానంలో ఏఐని తీసుకోవడం వల్ల అమెజాన్‌కు 2027 నాటికి దాదాపు 12.6 బిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ. 1.10 లక్షల కోట్లు ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇప్పటికే కంపెనీ తన వేర్‌హౌస్ విభాగంలో పెద్ద ఎత్తున రోబోలను వాడుతోంది. దీన్ని మరింత వేగవంతం చేయాలని చూస్తోంది. తద్వారా 2033 కల్లా వస్తువుల అమ్మకాలను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికోసం లక్షలాదిని నియమించుకోకుండా కార్యకలాపాలను రోబోలతో నిర్వహించనుంది. న్యూయార్క్ టైమ్స్ పేర్కొన్న అంశాలు అసంపూర్ణంగా ఉన్నాయని, కంపెనీ నియామక ప్రక్రియ గురించి స్పష్టంగా పేర్కొనలేదని అమెజాన్ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. దీని గురించి స్పందించిన అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్.. లీకైన డాక్యుమెంట్లు కంపెనీలోని ఓ టీమ్ అభిప్రాయం మాత్రమేనని చెప్పారు. అమెజాన్ గతంలో మాదిరిగానే నియామకాలను చేపడుతోంది. రాబోయే హాలిడే సీజన్ కోసం అమెరికాలో 2,50,000 మంది సిబ్బందిని నియమించాలని చూస్తున్నట్టు స్పష్టం చేశారు.

# టీ20 ఫార్మాట్లో ప్రపంచ రికార్డు.. రిజ్వాన్ పేరు చెరిపేసిన 'అనామక' బ్యాటర్!



ఆస్ట్రియా బ్యాటర్ కరణ్‌బీర్ సింగ్ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 పరుగులు సాధించిన బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ క్రమంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును కరణ్‌బీర్ సింగ్ బద్దలు కొట్టాడు. రొమేనియా పర్యటన సందర్భంగా నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్ సందర్భంగా కరణ్‌బీర్ ఈ ఫీట్ నమోదు చేశాడు. తొలి మ్యాచ్‌లో 27 బంతుల్లోనే 57 పరుగులు రాబట్టిన కరణ్‌బీర్.. రెండో మ్యాచ్‌లో 46 బంతుల్లోనే 90 పరుగులతో విధ్వంసం సృష్టించాడు.

విధ్వంసకర ఇన్నింగ్స్

ఈ క్రమంలోనే రిజ్వాన్‌ను అధిగమించిన కరణ్‌బీర్ సింగ్.. ఆ తర్వాత కూడా తన ప్రభంజనం కొనసాగించాడు. రొమేనియా టూర్‌లో మూడో మ్యాచ్‌లో 44 బంతుల్లోనే 74 పరుగులు సాధించిన ఈ ఆస్ట్రియా బ్యాటర్.. తదుపరి 12 బంతుల్లో 27 పరుగులతో దుమ్ములేపాడు. తద్వారా ఈ ఏడాదిలో 1488 పరుగుల మార్కును అందుకున్నాడు. ఇక రొమేనియాతో సిరీస్‌లో కరణ్‌బీర్ సింగ్ ఏకంగా 19 ఫోర్లు బాదాడు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో ఓవరాల్‌గా 127 ఫోర్లు నమోదు చేశాడు. అంతేకాదు.. అతడి ఖాతాలో 122 సిక్సర్లు కూడా ఉన్నాయి.

**వెయ్యి పరుగుల మైలురాయి దాటిన మరో బ్యాటర్**

రొమేనియాతో మొయేరా వ్లాసే క్రికెట్ గ్రౌండ్లో జరిగిన నాలుగో టీ20లో కరణ్‌బీర్‌తో పాటు.. అతడి సహచర ఆటగాడు బిలాల్ జల్మాయి కూడా అదరగొట్టాడు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో అతడు వెయ్యి పరుగుల మార్కును అందుకున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ఆస్ట్రియా రొమేనియా టూర్ కొనసాగుతున్న నేపథ్యంలో కరణ్‌బీర్ విధ్వంసం కూడా కొనసాగడం ఖాయంగానే కనిపిస్తోంది. అసోసియేట్ జట్లకు చెందిన ఈ ఆటగాళ్లు ఇంతలా విజృంభించడం జట్లబంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందంటూ పొట్టి క్రికెట్ అభిమానులు మురిసిపోతున్నారు.

పురుషుల అంతర్జాతీయ టీ20లలో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్లు

కరణ్‌బీర్ సింగ్ (ఆస్ట్రియా)- 2025లో 32 ఇన్నింగ్స్ ఆడి 1488లి

మొహమ్మద్ రిజ్వాన్ (పాకిస్తాన్)- 2021లో 26 ఇన్నింగ్స్ ఆడి 1326

సూర్యకుమార్ యాదవ్ (ఇండియా)- 2022లో 31 ఇన్నింగ్స్ ఆడి 1164

బిలాల్ జల్మాయి (ఆస్ట్రియా)- 2025లో 35 ఇన్నింగ్స్‌లో 1008లి

మొహమ్మద్ రిజ్వాన్ (పాకిస్తాన్)- 2022లో 25 ఇన్నింగ్స్ ఆడి 996.

## జెమీమా మెరుపులకు వరుణడి బ్రేక్.. ఆట నిలిచే సరికి భారత్ స్కోర్?



న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ.. బౌండరీల మోతమోగిస్తున్న భారత బ్యాటర్ల జోరుకు వర్షం అంతరాయం కలిగింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (122), స్మృతి మంధాన(109) తరహాలో రెచ్చిపోతున్న జెమీమా రోడ్రిగ్స్(69 నాటౌట్) మెరుపులకు వరుణుడు బ్రేక్ వేశాడు. 48 ఓవర్ సమయంలోనే చినుకులు మొదలయ్యాయి. ఆ ఓవర్ పూర్తయ్యేసరికి వర్షం ఊపందుకోవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. అప్పటికీ టీమిండియా స్కోర్.. కాగా జెమీమాతో కలిసి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (10 నాటౌట్) అజేయంగా ఉన్నారు. ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత బ్యాటర్లు దంచేస్తున్నారు. ఓపెనర్లు స్మృతి మంధాన(109).. ప్రతీకా రావల్(122)లు వీరకొట్టుడుతో రెండొందల భాగస్వామ్యం నెలకొల్పారు. సెంచరీ తర్వాత సుజీ బేట్స్ ఓవర్లో సిక్సర్‌కు యత్నించిన మంధాన బౌండరీ వద్ద దొరికిపోయింది. దాంతో.. 212 పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం.. బ్యాటింగ్ ఆర్డర్లో ముందొచ్చిన జెమీమా రోడ్రిగ్స్ (69 నాటౌట్)సైతం దూకుడుగా ఆడింది. 108 పరుగుల వద్ద ప్రతీక ఇచ్చిన తేలికైన క్యాచ్ వదిలేసింది. కానీ, కాసేపటికే అమేలియా కేర్ ఓవర్లో వరుసగా రెండో సిక్సర్ కొట్టబోయిన ప్రతీక ఔటయ్యింది. అప్పటికి టీమిండియా స్కోర్.. 288. ఓపెనర్లు స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరినా.. జెమీమా బౌండరీలతో విరుచుకుపడింది. కట్, స్వీప్.. ఆటాకింగ్ షాట్లతో ఫోర్లు బాదుతూ వన్డేల్లో 8వ అర్ధ శతకం పూర్తి చేసుకుంది.

## స్పోర్ట్స్

### శతకంతో చెలరేగిన ప్రతీక.. మూడో ఓపెనింగ్ జోడీగా రికార్డు..!



ప్రపంచ కప్‌లో చెలరేగిపోతున్న భారత ఓపెనర్ ప్రతీకా రావల్ శతకంతో మెరిసింది. న్యూజిలాండ్ బౌలర్లను ఉతికేస్తూ.. సాధికారిక ఇన్నింగ్స్ ఆడిన ప్రతీక సెంచరీతో తన జోరు చూపించింది. తద్వారా ప్రపంచ కప్‌లో మొదటి సెంచరీ సాధించిందీ చిచ్చరపిడుగు. అంతకంటే ముందు స్మృతి మంధాన సైతం సెంచరీ బాదేయడంతో.. అరుదైన రికార్డు ఈ జంట సొంతమైంది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో శతకాలు కొట్టిన మూడో ఓపెనింగ్ జోడీగా చరిత్రకెక్కారు మంధాన, ప్రతీక. ఇంగ్లండ్ ఓపెనర్లు లిన్నే థామస్, ఎనిడ్ బేక్‌వెల్ 1973లో సెంచరీ సాధించారు. అనంతరం.. ఆస్ట్రేలియా ద్వయం లిండ్సే రీలర్, రుత్ బక్‌స్టెన్‌లు.. 1988లో నెదర్లాండ్స్‌పై శతకాలతో కదం తొక్కారు.



# బాక్సాఫీస్ సెన్సేషన్‌గా ప్రదీప్.. వరుసగా మూడో సెంచరీతో రికార్డు

కాస్త నెగెటివ్ టాక్ వచ్చిందంటే సినిమా బండి ముందుకెళ్లడం కష్టమే! కానీ ప్రదీప్ రంగనాథన్ మాత్రం మిక్స్‌డ్ టాక్‌నే ఇంజనుగా మార్చుకుని రయ్యిమని బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నాడు. అతడు ప్రధాన పాత్రలో నటించిన డ్యూడ్ సినిమా ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. బ్లాక్‌బస్టర్ దివాళీ సీజన్ అంటూ రూ.100 కోట్ల పోస్టర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. మూడు సినిమాలకు వరుస సెంచరీ సాధించిన హ్యాట్రిక్ హీరోగా ప్రదీప్ చరిత్ర సృష్టించాడు. డ్యూడ్ సినిమాలో మమిత బైజు హీరోయిన్‌గా నటించగా శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. సినిమా ప్రదీప్ రంగనాథన్.. ఎల్‌కేజీ సినిమాకు డైలాగ్స్ రాశాడు. కోమలి సినిమాతో దర్శకుడిగా మారాడు. ఇందులో అతిథి పాత్రలోనూ మెరిశాడు. లవ్ టుడే మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. స్వీయదర్శకత్వం వహించిన ఈ సినిమా వంద కోట్లపైనే వసూళ్లు రాబట్టింది. రెండో సినిమా డ్రాగన్ సైతం సెంచరీ దాటేసి ఏకంగా రూ.150 కోట్ల కలెక్షన్స్ కొల్లగొట్టింది. ముచ్చటగా మూడో సినిమా కూడా సెంచరీ దాటేసింది. మరి డ్యూడ్ ఇంకా ఎన్ని రికార్డులు తిరగరాస్తుందో చూడాలి!



# ఇంటి పేరు మార్చిన హన్సిక

సెలబ్రిటీల సోషల్ మీడియా అకౌంట్లు ఇప్పుడు వారి పర్సనల్ డైరీలు లాగా మారిపోయాయి. చిన్న చేంజ్ కూడా పెద్ద వార్తలకు దారితీస్తుంది. అలాంటి సందర్భంలో స్టార్ హీరోయిన్ హన్సిక మోత్వాని చేసిన పని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా మ్యారేజ్ లైఫ్‌లో ఇబ్బందులు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న సమయంలో, హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో చిన్న మార్పు చేసింది. చాలా మంది దీన్ని విడాకుల రూమర్స్‌తో లింక్ చేశారు. హన్సిక ఈ స్పెల్లింగ్ మార్పు సడెన్ నిర్ణయం కాదని, దీని వెనుక తల్లి మోనా మోత్వాని ఉన్నారని తెలుస్తుంది. తల్లికి న్యూమరాలజీపై విశ్వాసం కలిగివుండటం, ఫ్యూచర్‌కు పాజిటివ్ ఎనర్జీ తెచ్చేలా పేరు మార్చే ఆలోచన చేసినట్టు హన్సిక వివరించింది. తల్లీకూతుళ్ల మధ్య పెద్ద చర్చలు, గొడవలు కూడా జరిగాయని, చివరికి తల్లి చెప్పిన మేరకు ఈ మార్పుకు ఓకే చెప్పానని హన్సిక పేర్కొంది. ఇకపై తనను ఇదే స్పెల్లింగ్‌తో పిలవాలని కోరిన హన్సిక.. మిగతాది నా పర్సనల్ లైఫ్ అంటూ సరదాగా ముగించింది. ఇక హన్సిక, బిజినెస్ మ్యాన్ సోహైల్ ఖతురియాతో 2022 డిసెంబర్‌లో జైపూర్‌లో గ్రాండ్ గా వివాహం చేసుకున్నారు. వారి లవ్ స్టోరీని “లవ్, షాదీ అండ్ డ్రామా” పేరుతో డాక్యు–సిరీస్‌గా కూడా రిలీజ్ చేశారు. అయితే, 2025 నుండి జంట మధ్య గొడవలు జరిగాయని రూమర్స్ మొదలయ్యాయి. హన్సిక తన పెళ్లి ఫోటోలన్నీ ఇన్‌స్టాగ్రామ్ నుండి డిలీట్/ఆర్కైవ్ చేయడం, భర్త సోహైల్ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌ను ప్రైవేట్‌లోకి మార్చడం, వారిద్దరూ పండుగల సమయంలో వేర్వేరుగా కనిపించడం ఈ రూమర్స్‌ను మరింత బలపరచింది. వారి విడాకులపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక హన్సిక తన కెరీర్‌ను చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రారంభించింది. “షక లక బూమ్ బూమ్ సీరియల్”, “కోయి మిల్ గయా” వంటి సినిమాలతో ప్రారంభించారు.



# పక్కా మాస్ బీట్‌తో ‘సూపర్ డూపర్’ సాంగ్

‘మాస్ జాతర’ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ‘తు మేరా లవర్’, ‘ఓలే ఓలే’, ‘హుడియో హుడియో’ పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూత లూగించాయి. తాజాగా చిత్ర బృందం నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట ‘సూపర్ డూపర్’ను విడుదల చేసింది. రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. ‘ఈ చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ ‘సూపర్ డూపర్’ గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే ‘మాస్ జాతర’ ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. ఈ గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు’ అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్.. ఫౌజీలో కన్నడ భామ



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి ‘ఫౌజీ ఒకటి. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ప్రభాస్‌కు జోడీగా నటిస్తోంది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఫౌజీ ఫస్ట్ లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాలో నటిస్తున్నట్టు షేర్ చేసింది చైత్ర జే అచర్. సప్త సాగరదాచె ఎల్లో, 3 బీహెచ్‌కే సినిమాల్లో నటించింది. హనురాఘవపూడి అద్భుతమైన క్రియేషన్ ఫౌజీ అని చెప్పింది చైత్ర జే అచర్. ఈ బ్యూటీ సర్‌ప్రైజ్ అప్‌డేట్ షేర్ చేసి ప్రభాస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com